17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 21 జులై 2024 | పేజీలు 11

## శ్రీవారిని దర్శించుకున్న హోంమంత్రి వంగలపూడి అనిత



**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి వారిని ఏపి హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. శుక్రవారం సాయంత్రం మెట్లమార్గం గుండా తిరుమలకు చేరుకున్న హెూంశాఖ మంత్రి శనివారం ఉదయం వీఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మంత్రి అనిత మాట్లాడుతూ మొక్కులు చెల్లించుకోవడానికి నియోజకవర్గ ప్రజలతో కలసి స్వామి వారిని దర్శించుకున్నానని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నాణ్యమైన సౌకర్యాలు, ప్రసాదం, లడ్డూలు అందిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

# భాకరాపేటలో భూ ఆక్రమణలు



**కల్లూరు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలంలో భాకరాపేట తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం పక్కన గుట్ట ప్రాంతంలో పట్టాలు లేకుండా రాజకీయ నాయకులు అండతో గతంలో కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను రాత్రికి రాత్రి గత ప్రభుత్వంలో ఎక్కడబడితే అక్కడ పెద్దపెద్ద భవంతులను నిర్మించి ఆక్రమణకు గురికావడం జరిగింది. ఈ నేపథ్యంలో గతంలో అర్హులకు పట్టాలు ఇచ్చినప్పటికీ వారిని బెదిరించి, దొంగ పట్టాలుగా చిత్రించి రెవెన్యూ అధికారులను మభ్యపెట్టి కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములలో ఇండ్లు నిర్మాణం చేపట్టడం జరిగింది.

ప్రస్తుతం ఎన్నికల సమయంలో అధికారులు బిజీగా ఉండటంతో రాత్రికి రాత్రి ప్రభుత్వ భూములను చదును చేసి రాజకీయ నాయకులు అండతో బేస్ మట్టాలు నిర్మాణాలు చేపట్టడం జరిగింది. గతంలో పనిచేసిన ఓ విఆర్ఓ ఆక్రమ దారులకు అండగా నిలిచి డబ్బులు వసూలు చేసి పట్టాలు ఇప్పిస్తామని ప్రజలు మోసం చేయడం జరిగిం దని ప్రజలు ఆరోపిస్తున్నారు. అర్హులుగా పట్టాలు పొందిన వారికి ప్రస్తుత ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చిన్నగొట్టిగల్లు మండ లంలో ప్రభుత్వ భూములు కావలసిన వారికి పట్టాలను రెవిన్యూ అధికారులను బెదిరించి తీసుకోవడం జరిగిందని తిరుపతి జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి అర్హులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేశా
# ఒక్క టీడీపీ కార్యకర్తని వేధించలేదు

**చిత్తూరు సంస్కృతి తీసుకొచ్చి వైకాపా కార్యకర్తలపై దాడులు చేస్తున్నారు**

**మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తాను పది సంవత్సరాలుగా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించినానని, కానీ ఎప్పుడు ఏ ఒక్క టిడిపి కార్యకర్తను వేధించలేదని చంద్రగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం చంద్రగిరి ఎమ్మెల్యేగా ఉన్న పులివర్తి నాని చంద్రగిరి నియోజకవర్గంలో చిత్తూరుసంస్కృతిని తీసుకొచ్చి వైయస్సార్ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సంస్కృతి సరైంది కాదన్నారు. వ్యక్తిలో నిజాయితీ లేనప్పుడే వ్యక్తిగత విమర్శలు చేస్తారని, నేను ఎప్పుడు నాని అన్నా లేదా నాని గారు అని సంబోధిస్తానని, అదే ఎమ్మెల్యే నాని నిన్న జరిగిన ప్రెస్‌మీట్‌లో ఒరే, ఆరేయ్ అంటూ, సంబోధించారని తెలియజేశారు. ఎమ్మెల్యే పులివర్తి నాని టెన్త్‌క్లాస్ చదువుకున్నాడు కాబట్టి అలానే మాట్లాడి ఉండి ఉండొచ్చునన్నారు. పులివర్తి నాని టీడీపీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఒక్కరోజైనా పోరాటాలు చేశారా, అదే టీడీపీ కంటే జనసేన, బీజేపీ నేతలు మాతోపాటు పోరాటాలు చేశారని తెలిపారు. అదే తనపై 88 కేసులు టిడిపి ప్రభుత్వంలో పెట్టి

మిగతా 2లో



# పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలి

**సీజనల్ వ్యాధులు కట్టడికి వైద్యారోగ్య శాఖతో పంచాయతీ శాఖ అధికారులు సమన్వయం కావాలి**

**సచివాలయ ఉద్యోగుల హాజరు, సమయపాలనపై ఎంపీడీఓలు పర్యవేక్షణ చేయాలి**

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** గ్రామ స్థాయిలో సమర్థవంతమైన పాలనలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, అక్రమ లే అవుట్‌ల కట్టడి, పన్నుల వసూలు, సచివాలయ సిబ్బంది హాజరు తదితర అంశాలపై ఎంపీడీఓలు, ఈఓ పిఆర్డీలు మరింత బాధ్యతగా తమ విధులను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్‌లు, ఈఓపీఆర్డీలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, వైద్యారోగ్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ గ్రామాలలో పారిశుద్ధ్యనిర్వహణ, సీజనల్ వ్యాధుల కట్టడికి తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి అధికారులు అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, దీంతోపాటు సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులైన డెంగీ, డయేరియా, చికున్ గున్యా, తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కలుషిత తాగు నీరే వీటన్నిటికీ ప్రధాన కారణమన్నారు. ఈ విషయంలో క్షేత్ర స్థాయిలో కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి పనిచేయాలని సూచించారు. పంచాయతీ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అందుబాటులో ఉన్న నిధుల నుండి జీతాలు చెల్లించాలని, ఈ విషయంలో సర్పంచ్ లతో పంచాయతీ సెక్రెటరీలు సమన్వయం చేసుకుని జీతాల ప్రక్రియనుపూర్తిచేయాలన్నారు. ఎంపిడిఓలు, ఈఓ పిఆర్డీలు విధిగా గ్రామాలలో పర్యటించడం ద్వారా పారిశుద్ధ్య నిర్వహణపై ఒక అవగాహన ఏర్పడుతుందన్నారు. పంచాయతీ సెక్రెటరీలు

మిగతా 2లో

# విధి నిర్వహణలో అలసత్వం వద్దు

**జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు**



2లో

# సామాన్య భక్తులకు పెద్దపీట

**తిరుమల పవిత్రతను పెంపొందించేలా చర్యలు**

**టీటీడీ ఈఓ జె.శ్యామలరావు**



8లో

## గురుకులంలో
# పిల్లల పూర్తి బాధ్యత సిబ్బందిదే

**జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** డా.బి.ఆర్.అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని ఆసుపత్రి పాలై కోలుకుంటున్న నేపథ్యంలో సదరు డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలోచేపడుతున్న బాత్ రూంలు, మరుగుదొడ్లు, ఎలక్ట్రికల్ తదితర మరమ్మత్తులు నాణ్యతగా పూర్తి స్థాయిలో చేయాలని, విద్యార్థుల బాధ్యత ఇక మీదట గురుకుల పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయులది, సిబ్బందిదని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని డా.బిఆర్.అంబేద్కర్ గురుకులపాఠశాలలో చేపడుతున్న బాత్ రూంలు, మరుగు దొడ్ల తదితర మరమ్మతులను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి వాటి ఫ్లోరింగ్ పూర్తి తొలగించి టైల్స్ ఏర్పాటు, తలుపులు, ఎలక్ట్రికల్ వర్క్స్, రన్నింగ్ వాటర్ తదితరాలను నాణ్యతగా పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయాలని సదరు పనులు చేపట్టిన ఇంజనీరింగ్ అధికారులను, మునిసిపల్ అధికారులను ఆదేశించారు. సదరు మరమ్మతులకు అంచనా విలువ సుమారు రూ.56లక్షలు కాగా ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ, తాడేపల్లి వారు రూ.25లక్షలు విడుదల చేశారని, మిగిలిన మొత్తాన్ని

మిగతా 2లో

# గురుకులంలో పిల్లల పూర్తి బాధ్యత సిబ్బందిదే

(మొదటిపేజీ తరువాయి)



ఏర్పాటు చేయనున్నామని పనులు నాలుగు ఐదు రోజుల్లో పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల తల్లి తండ్రులు ఎంతో నమ్మకంగా గురుకుల పాఠశాలలో వారి పిల్లలను ఉంచడం వలన మన బాధ్యత ఎక్కువగా ఉంటుందని, వారిని మన సొంత పిల్లల్లా జాగ్రత్తగా చూసుకోవాలని, విద్యార్థుల పూర్తి బాధ్యత ఇక మీదట గురుకుల పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయులది, సిబ్బందిదని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ, ఏపీ ఈడబ్ల్యూఐడిసి బాలసుబ్రమణ్యం రెడ్డి, మునిసిపల్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, ఎంపిడిఓ మాధవిలత ఎఈ కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శనీశ్వర స్వామి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కైలాసంగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శనివారం పురస్కరించుకొని శనీశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు. ముందుగా కలశ స్థాపన గణపతి పూజ పుణ్యవచనము కలశానికి పుష్పాలతో పూజలు చేసి అనంతరం స్వామి వారికి పాలు పెరుగు, నువ్వుల నూనె, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి ఆలయ అర్చకులు స్వామిని చక్కగా పుష్పాలతో అలంకరించి ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు యావన్మంది పాల్గొని శని అభిషేక పూజలు నిర్వహించుకున్నారు.



## వైభవంగా పులిగుంటేశ్వరుని గిరి ప్రదక్షణ

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** స్వయంభు పులిగుంటేఈశ్వర స్వామి దేవస్థానంలో ఆషాడ మాసం పౌర్ణమి (గురుపౌర్ణమి) పూజలను వైభవంగా శనివారం నిర్వహించారు. సుప్రభాత సేవ నుండి పార్వతి దేవి సమేత పులిగుంటిఈశ్వర స్వామికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలను కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ మూర్తులైన పార్వతీదేవి సమేత పులిగుంటిశ్వర స్వామి కలసవిగ్రహాలక అత్యంత వైభవంగా పాలాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. అనంతరం పార్వతి దేవి సమేత పులిగుంటేశ్వరుడు స్వామిని శేష వాహనంపై గిరిప్రదక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో 168వ గిరిప్రదక్షణ కార్యక్రమాన్ని స్థానిక పులిగుండు దేవస్థానం నుండి గుంటుపల్లి రోడ్డు, కన్నికా కాపురం రోడ్డు, కొత్త రోడ్డు, తానా మిట్ట, దొడ్లడైరీ, సీఎస్ అగ్రహారం కాలనీ మీదుగా స్వామివారి మేళతాళాల మధ్య ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా గుడ్‌యానంపల్లి గ్రామస్తులు సుభాష్ రెడ్డి, లలితమ్మ, గోపిరెడ్డి, వేదవతి, వేదాంత్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి కార్యనిర్వహకులుగా, షణ్ముఖ రెడ్డి, ఆర్ సుబ్రహ్మణ్యం, పద్మావతి, చాముండేశ్వరి, కృష్ణారెడ్డి, ఈశ్వర్, ధనలక్ష్మి, మోహన్ రెడ్డి, స్వామి వారి భక్తుల పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై అధికారులు స్పందించకపోతే చర్యలు



**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** మండలంలోని పుత్తేరి గ్రామ సచివాలయ పరిధిలో గల పీవీ కండ్రిగ పంచాయతీలో రైతుసేవా కేంద్రం ఎన్టీఆర్ వైద్య సేవా కేంద్ర భవనాలను సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పుత్తేరి గ్రామంలో రైతులకు పచ్చి రొట్టి విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో సత్యవేడు శాసన సభ్యులు కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించాలని, అదేవిధంగా ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మండల అధ్యక్షులు ఏం సుధాకర్ నాయుడు మాజీ గ్రంథాలయ చైర్మన్ కన్నయ్య నాయుడు, మాజీజెడ్పిటిసి సుధాకర్ నాయుడు రవినాయుడు, వెంకటరత్నం, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావేదిక మునస్వామికి టీడీపీ నేతల పరామర్శ

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కుప్పం ప్రజావేదిక మునిస్వామి (మునిరాజ్ బాబు)ని కుప్పం పిఈఎస్ హాస్పిటల్‌లో పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన కుప్పం నియోజకవర్గ మొదలి యార్ సాధికార సమితి అధ్యక్షులు మునిరత్నం, తెలుగు యువత నాయకులు మొదలి యార్ సాధికార సమితి నియోజకవర్గ కో ఆర్డినేటర్ చెక్కునత్తం మణి, యువత అధ్యక్షులు బాలాజీ, జనసేన బాలాజీ, జయరాం, దేవరాజ్, ఆజాద్ పాల్గొన్నారు.



# పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేశా ఒక్క టీడీపీ కార్యకర్తని వేధించలేదు

(మొదటిపేజీ తరువాయి)

ఏడు నెలలు జైల్లో పెట్టారని తెలిపారు. మీ క్వారీలు కానీ లారీలు కానీ ఏ రోజున ఆపామా, కరెంటు చార్జీలు బాకాలు ఉన్న మీ యూనిట్ నడిచిందా లేదా అని ప్రశ్నించారు. మాతో సఖ్యత పెట్టుకుని మీ వ్యాపారాలు అభివృద్ధి చూసుకుంటూ నారా చంద్రబాబు నాయుడుని లోకేష్‌ని నువ్వు మోసం చేయలేదా, కిలారు రాజేష్ పేరుతో దందాలు చేయలేదా, ఎమ్మెల్యే సీటు ఇవ్వకపోతే, ప్రజలు గెలిపించకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించలేదా, ఇదొక నాయకుడికి ఉండవలసిన లక్షణం అంటూ విమర్శించారు. ఎలక్షన్ తర్వాత జరిగిన మహిళ యూనివర్సిటీ దాడి సంఘటనలో ఎమ్మెల్యే నానికి ఎటువంటి గాయాలు కాలేదని తప్పుడు రిపోర్టు నివేదిక తెచ్చారని తెలిపారు. తుడా నిధులు పై , తుమ్మలగుంట చెరువుపై, దొంగ ఓట్ల నమోదుపై నిష్పక్ష పాతంగా సమగ్ర విచారణ జరపాలని ఎన్నికల సంఘానికి సిఐడికి లేఖ రాస్తున్నానని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద జాతీయ జెండా తుమ్మలగుంటలో 133 అడుగులు ఎత్తు లో నిర్మాణం చేశామని అయితే తుడా అధికారులు బెదిరించి జాతీయ జెండా ఎగరనీయకుండా అడ్డుకున్నది నువ్వు కాదా అని ప్రశ్నించారు. ప్రజలు అధికారం మీకు ఇచ్చారు ప్రశ్నించడం మాకు ఇచ్చారు. ఇక పోరాటాలకు సిద్ధం వెనుకకు తగ్గేదే లేదు అని అన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలి

(మొదటిపేజీ తరువాయి)

మున్సిపాలిటీ తరహాలో గ్రామాలలో కూడా ఉదయమే పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని, దీనితో పాటు గ్రామాలలో మరియు సంక్షేమ హాస్టల్ లలోని వాటర్ ట్యాంక్‌లను 15రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయాలని, పైప్‌లైన్ లీకేజిలపై చర్యలు తీసుకోవాలని తద్వారా సీజనల్ వ్యాధులను కొంత వరకు కట్టడి చేయవచ్చునన్నారు. దీంతో పాటు సకాలంలో పంచాయతీలలో



పన్నుల వసూళ్ల ద్వారా పంచాయతీల ఆదాయం పెంపునకు కృషి చేయాలని, అక్రమ లేఅవుట్‌లను కట్టడి చేయాలన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న సచివాలయ వ్యవస్థలో పని చేసే సిబ్బంది బయోమెట్రిక్ హాజరు, సమయపాలనను ప్రతి రోజూ పర్యవేక్షించాలని, సచివాలయానికి వచ్చే అర్జీల నమోదు సంబంధించి రికార్డులను సంబంధిత రిజిష్టర్‌ల నిర్వహణను కూడా ఎంపిడిఓలు వారి తనిఖీలో పరిశీలించాలన్నారు. ప్రతి మండల పరిధిలో ఎంపిడిఓలు సచివాలయాల వారీగా అసంపూర్తిగా ఉన్న అన్ని రికార్డు లను ఆగస్టు 15లోపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఈఓ గ్లోరియా, డిపిఓ లక్ష్మీ, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ విజయ్ కుమార్, డి ఎంహెచ్ఓ డా.ప్రభావతీ దేవి, మున్సిపల్ కమిషనర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లర్లు అరెస్ట్

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం ఒరిస్సా నుంచి రైల్లో వచ్చి గూడూరులో దిగి చెన్నై వెళ్లేందుకు 16వ నంబర్ జాతీయ రహదారిపై అనుమానస్పదంగా సంచరిస్తున్న రామ కృష్ణన్, సతీష్ కుమార్, మురుగన్‌లను అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. వారి నుంచి 2.5లక్షల రూపాయల విలువైన 22.5 కేజీల గంజాయి, 3 సెల్ ఫోన్‌లు, నగదు 2050 రూపాయలు స్వాధీనం చేసుకున్న ట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించిందన్నారు. గంజాయి దొంగలను పట్టుకున్న సిఐ వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఐ మనోజ్ కుమార్, సిబ్బందిని అభినందించారు.



# విధి నిర్వహణలో అలసత్వం వద్దు

**చిత్తూరు క్రైం, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పేర్కొన్నారు. శనివారం చిత్తూరు ఈస్ట్ సర్కిల్ పరిధిలోని తాలూకా పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న వాహనాలను త్వరగా డిస్పోస్ చెయ్యాలి. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి. డ్రంకన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలి. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సిఆర్‌పిసి తదితర కేసుల రికార్డ్స్‌ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్



కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతి పై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. సమన్లు, నాన్‌బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా స్టేషన్ అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్య మైన కేసులు పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. స్టేషన్ లోని క్రైమ్ రికార్డ్స్ ను, కేసు డైరీ రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్టులో ఛార్జ్‌షీట్ ఫైల్ చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చెయ్యాలని సూచించారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లోని, అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు. అదే విధంగా పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద, హెటల్స్ లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, అదే విధంగా రాత్రి పగలు బీట్ల పని తీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలు తగ్గుతాయని తెలిపారు. అదే విధంగా రౌడీ షీటర్ల కదలికలు కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, 174 సిఆర్‌పిసి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భూ వివాదాలు, పాత గొడవలు మొదలైన వాటిని లిస్ట్ అవుట్ చేసి ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుల్లయప్ప, తాలూకా ఎస్ఐ ఉమామహేశ్వర్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

## తిరుమల మొదటి ఘాట్ రోడ్‌లో ప్రమాదం



**తిరుమల, మేజర్‌న్యూస్:** మొదటి ఘాట్ 18వ మలుపు వద్ద వేగంగా వచ్చి కార్‌ను ద్విచక్ర వాహనం ఢీకొంది. బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. ఒక మహిళకు తీవ్ర గాయమైంది. తిరుమల ఘాట్ రోడ్డులో పనిచేసే గుర్ఖా ఫ్యామిలీగా గుర్తించారు. అటుగా వెళ్తున్న తిరుపతి జేఈఓ వీరబ్రహ్మం అంబులెన్స్‌లో తీవ్రంగా గాయపడిన మహిళను స్విమ్స్‌కు తరలించారు.

## రుణాలపై ప్రజలకు అవగాహన

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రజలకి చిత్తూరు జిల్లా, కేంద్రసహకార బ్యాంకు



చౌడేపల్లి శాఖ బ్యాంకులో ఉండే బంగారు రుణాల పైన తక్కువ వడ్డీ సేవలు, వ్యవసాయ రుణాల పైన తక్కువ వడ్డీలు, ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమయోజన పథకం, సురక్ష భీమయోజన పథకం ,అటల్ పెన్షన్ యోజన పథకం, డిజిటల్ లావాదేవీల, సైబర్ క్రైమ్ మోసాల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఎంపీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత మేజిక్ షో, పాటలు, మాటల ద్వారా ప్రజలకి అర్థం అయ్యే రీతిలో తెలియజేశారు. ఇందుకు బ్రాంచి మేనేజర్ వెంకటేష్ బాబు,వెలుగు ఏ.పి.యం. నర్సోత్తమరెడ్డి, హెడ్ ఆఫీస్ అధికారులు గిర్వాణి, రోహిత్, అక్రమ్ భాష,గ్రామ ప్రజలు,బ్యాంకు సిబ్బంది, కళాజాత బృందం సభ్యులు మేజీసియన్ విజయ్,డప్పు చిరంజీవి,వెంకటేష్ పాల్గొనడం జరిగింది.

## చంద్రగిరి - రేణిగుంట టౌన్ సర్వీసులు పునః ప్రారంభం

**ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**ప్రజలకు అవసరమైన, అభివృద్ధి కొరకు ముందు వరుసలో నిలబడతాను**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే టౌన్ సర్వీస్ సేవలు గత ఐదు సంవత్సరాలుగా నిర్వీర్యమైన ఆర్టీసీ టౌన్ సర్వీసులు నేడు పులివర్తి నాని చొరవతో చంద్రగిరి – రేణిగుంట, తిరుపతి – పాకాల సర్వీసులను పునః ప్రారంభం చేశారు. చంద్రగిరి రేణిగుంటటౌన్ సర్వీసులు గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఐదు సంవత్సరాలుగా పూర్తిగా నిలిపివేయబడ్డాయి. నాడు ఎన్నికల ప్రచారంలో పలువురు ఆర్టీసీ టౌన్ సర్వీసులు చంద్రగిరికి తిరిగి తీసుకురావాలని కోరారు. ప్రజల కోరిక మేరకు పేద మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులోకి నేడు టౌన్ బస్సులు చంద్రగిరి ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. చంద్రగిరి ఎమ్మెల్యే చొరవతో ఏపీఎస్ ఆర్టీసీ వారి సహకారంతో నియోజకవర్గంలో ఆగిన పలు టౌన్ సర్వీసులు ప్రారంభించారు. ముందుగా చంద్రగిరి బస్టాండ్కు చేరుకున్న పులివర్తి నానికి కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. నాని ప్రతి ఒక్కరికి అభివాదం చేసుకుంటూ బస్టాండ్‌లోకి చేరుకున్నారు. ఆర్టీసీ అధికారులతో కలిసి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కత్తిరించి టౌన్ సర్వీస్‌లో ప్రారంభించారు. బస్టాండ్కు చేరుకున్న కార్యకర్తలు ప్రయాణికులు ఎమ్మెల్యే చేసిన పనికి హర్ష వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆర్టీసీ డ్రైవర్ను పక్కన పెట్టుకొని బస్టాండ్ నుంచి బైపాస్ నూరు జంక్షన్ వరకు బస్సు తోలుకుంటూ అందరిలోనూ ఉత్సాహాన్ని నింపారు.



చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని మాట ఇచ్చాను అందులో చంద్రగిరికి టౌన్ సర్వీసులు తిరిగి తీసుకు వస్తానని అప్పుడు ఇచ్చిన మాట నేడు నిలబెట్టుకున్నాను. చంద్రగిరి లోనే ఆర్టీసీ డిపో కొరకు స్థల పరిశీలన జరిగిందని మరి కొద్ది రోజుల్లో చంద్రగిరి నుండి నియోజకవర్గంలోని నలుమూలలకు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా టౌన్ సర్వీసులను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇప్పటికే ప్రతిపాదనలు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ ఇదే ఇబ్బంది కలిగిన తనకు తెలియపరచాలని అదేవిధంగా రాత్రులలో మహిళలు కోరినచోట బస్సు ఆపి ప్రయాణికులకు సహకరించాలని, ప్రయాణికులతో ప్రేమగా మెలగాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం చెంగల్‌రెడ్డి, డిప్యూటీ సిటిఎం భాస్కర్ రెడ్డి, ఆర్టీసీ అధికారులు టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, రమేష్ రెడ్డి, గౌస్ బాషా, అమ్ములు పాల్గొన్నారు.



# సంక్షేమ సారథి చంద్రన్న హయాంలో పేదల బ్రతుకుల్లో వెలుగులు..!!

**ప్రజాసమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతాం**

**ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**

**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** బాలాయపల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో శని వారం ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ఎన్నికైన తర్వాత మొట్ట మొదటి సారిగా బాలాయపల్లి మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణను బాలాయపల్లి మండల టిడిపి నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు ఉండబోవని అన్నారు. ఈ రోజు మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పుంజుకుని



ప్రతి పేద వాడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరూ లబ్ధిపొందే విధంగా ప్రతి ఒక్క అధికారి పనిచేసి ప్రజలందరికీ న్యాయం చేయాలి అని ఆదేశాలు జారి చేశారు. అదే కాకుండా వెంకటగిరి నుంచి గూడూరు రోడ్డు ను వర్షాలు తగ్గిన వెంటనే పునః ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు, ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లును కూడా ఇస్తారని తెలిపారు. అభివృద్ధి పనుల నాణ్యతతో రాజీ పడొద్దు అని అవినీతికి పాల్పడకుండా నిజాయితీగా పని చేయాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అధికారులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమములో తహసిల్దార్ పుల్లారావు , ఎంపీడీవో అరుణ , బాలాయపల్లి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు, రాయి సత్యం నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరి, వైస్ ఎంపీపీ వానా పార్వతి, టిడిపి మండల యువత అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు, జడపల్లి కోటేశ్వరావు గౌడ్, మద్దూరు కృష్ణ, దట్టం అంజలి,రాపూరు శ్రీనివాసులు,కళ్యాణ్ రెడ్డి, తాళ్లూరు ప్రసాద్ నాయుడు, మండలం లోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైం ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

**డయల్ 100, ఎస్ఓఎస్ కాల్ కు తక్షణం స్పందించి వారిని రక్షించాలి**

**పనితీరుతో ప్రజలలో పోలీస్ శాఖ ప్రతిష్టతను పెంచాలి : జిల్లా ఎస్పీ**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సైబర్ క్రైమ్ ఫిర్యాదులను సకాలంలో స్పందించి సత్వర న్యాయం చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు. శనివారం



స్థానిక కమాండ్ కంట్రోల్ రూమ్ సైబర్ సెల్ కార్యాలయాలను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రతి ఒక్కరి పనితీరును సమీక్షించి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సకాలంలో సద్వినియోగపరుచుకుని నేర చేదనలో కీలక పాత్ర పోషించాలని దిశ నిర్దేశం చేశారు. డయల్ 100, ఎస్ ఓ ఎస్ కాల్ ద్వారా అందే ఫిర్యాదులను తక్షణమే స్పందించి, ఆపత్కాలంలో ఉన్న వారిని రక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. సైబర్ క్రైమ్ జరిగిన తర్వాత గోల్డెన్ అవర్స్ (24 గంటలు)లోగా అందిన సైబర్ క్రైమ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి అపహరించిన నగదు వెంటనే బాధితులకు రిఫండ్ అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మొబైల్ హంటు పనితీరు బాగానే ఉందని ప్రశంసిస్తూ, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగపరచుకొని, ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌కు, సైబర్ క్రైమ్ ఆఫీసుకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యను విని, సకాలంలో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని, తద్వారా బాధితుల మన్ననలను పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కులశేఖర్ శాంతిభద్రతలు, సిఐలు శ్రీనివాసులు కంట్రోల్ రూమ్, వినోద్ కుమార్ సైబర్ సెల్, కమాండ్ కంట్రోల్ రూమ్, సైబర్ క్రైమ్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాపూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కపిలేశ్వరస్వామి ఆలయం లో మూడు రోజులపాటు జరిగిన పవిత్రోత్సవాలు శనివారం మహాపూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం యాగశాలపూజ, హోమం, మహా పూర్ణాహుతి, కల శోద్వాసన, మూలవర్లకు కలశాభిషేకం, పట్టుపవిత్ర సమర్పణ చేపట్టారు. సాయంత్రం పంచ మూర్తులైన శ్రీసోమస్కందమూర్తి, కామాక్షి అమ్మవారు, శ్రీవిఘ్నేశ్వర స్వామి, వల్లి దేవసేన సమేత శ్రీసుబ్రమణ్య స్వామి, చండికేశ్వరస్వామివారి వీధి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. పవిత్రోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు పవిత్ర మాల, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ కృష్ణ వర్మ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి పూజలు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా శనివారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయంవద్ద సాయి వ్రతం సత్యనారాయణ వ్రతం నిర్వహించారు ఆలయం దర్శించిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా చెత్త సంపద కేంద్రాలు

**ముళ్లచెట్లతో నిండిన చెత్త సంపద కేంద్రాలు**

**మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు చెత్తసంపద కేంద్రాలే అడ్డా..!**

**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** చెత్త నుంచి సంపద సృష్టించాలన్న ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం ఉపాధి హామీ నిధులతో పంచాయితీకి ఒకటి చొప్పున చెత్తసంపద కేంద్రాలను నిర్మించింది. జనాభా ప్రాతిపదికన చిన్న పంచాయితీకి రూ.2లక్షలతో, మేజర్ పంచాయితీలకు 7నుండి10లక్షల రూపాయలతో మండలంలోని ప్రతి పంచాయితీలో చెత్త సంపద కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఉన్న చెత్తను సేకరించి యంత్రాల ద్వారా గ్రేడింగ్ చేసి నిల్వ చేసేందుకు ఆ



కేంద్రాలు ఉపయోగపడాలి. చెత్తసంపద కేంద్రాల ప్రాంగణంలో నిర్మించిన నాడెప్ తొట్లలో వానపాముల ద్వారా సేంద్రీయ ఎరువుల తయారీ చేయాలి. తయారైన ఎరువును విక్రయించడం ద్వారా పంచాయతీకి ఆదాయం తేవాలి. అయితే గత ప్రభుత్వం నిర్మించిన చెత్త సంపద కేంద్రాలు ప్రస్తుతం చిల్లచెట్లు, ముళ్లపొదల్లో కనుమరుగయ్యాయి. వాటి పరిసరాల్లో నిర్మించిన నాడెప్ తొట్లలో పిచ్చిమొక్కలు మొలిచాయి. పలు చోట్ల అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. మండలంలో కొన్ని గ్రామాల్లోని చెత్త సంపద కేంద్రాలను ముళ్లపొదలు కప్పేయగా తదితర గ్రామాల్లోని చెత్తసంపద కేంద్రాలు మందుబాబులకు, అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో చెత్తసంపద కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. ఫలితంగా లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనం వృథా అయింది. ఆయా గ్రామాల ప్రజలు వీటిని చూస్తున్నప్పుడల్లా అధికారుల పనితీరు ఇదేనా అంటూ చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయితీ అధికారులు స్పందించి చెత్తసంపద కేంద్రాలను వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.



# కీర్తి ప్రతిష్టలు పెంచేందుకే నగర సంకీర్త

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సుదూర ప్రాంతాల నుంచి శ్రీవారి దర్శనార్థం తిరుపతికి విచ్చేసే భక్తులలో మరింత భక్తి భావం పెంచి తిరుపతి కీర్తి ప్రతిష్టలు పెంచేందుకు నగర సంకీర్తన దోహదపడుతుందని భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుబాల చంద్రశేఖర్ అన్నారు. నగర ప్రజలలో మరింత భక్తి భావంతో ఆధ్యాత్మిక పెంచాలన్న సంకల్పంతో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి నగర సంకీర్తన మండలి ఏర్పాటు చేసి నగరంలో ప్రతి శనివారం భజన మండలి కళాకారుల చేత సంకీర్తన గోష్టి నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం భజన మండలి కళాకారులు సాంప్రదాయ వస్త్రాలతో స్థానిక గోవిందరాజు స్వామి ఆలయం నుంచి నాలుగు మాడ వీధుల్లో నగర సంకీర్తన చేపట్టారు. నగర సంకీర్తన అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సుశీల, ముని కుమారి, పద్మావతి, జయమ్మ, కల్పన, ఉషారాణి, భారత్, పార్వతి, ధనలక్ష్మి, నిర్మల, వాసు రెడ్డి, మునినాధారెడ్డి, కాస్ప పద్మాభం, చంద్ర బాబు నాయుడు, కొండె చెంగారెడ్డి, శంబూలో హరినాద్, పొన్నాల జేజిరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, పార్వతి, పద్మ, ఉషారాణి, కల్పన,జయమ్మ, మునికుమారి, సుశీల, మహాలక్ష్మి, నరసింహారెడ్డి, నాగరాజు, రాజశేఖర్ రెడ్డి, వాసు, సాయిరెడ్డి, కళాకారులు పాల్గొన్నారు.

# బషీర్‌ను అభినందించిన ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి

**పలమనేరు, మేజర్‌న్యూస్:**



పర్యావరణ పరిరక్షణలో భాగంగా సేవ్ ట్రీస్ సేవ్ ఫారెస్ట్ పేరిట పలమనేరు నుంచి లడక్ వరకు సైకిల్ యాత్ర చేపట్టిన బషీర్ ను ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి అభినందించారు. పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన బషీర్ జూన్ 12న ఈ సైకిల్ యాత్రను ప్రారంభించిలడక్ పర్యటనను ముగించుకొని శుక్రవారం రాత్రి ఇక్కడికి చేరుకు న్నారు. దీంతో ఆ యువకున్ని స్థానిక ఎమ్మెల్యే అభినందించారు. నేటి యువతకు ఆదర్శంగా నిలవడంతో పాటు పర్యావరణహితం కోరుతూ యాత్ర చేపట్టడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. భవిష్యత్తులో నేపాల్, ఇతర ప్రాంతాలలో యాత్రను చేపట్టనున్నట్లు బషీర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివయ్య అన్నదానానికి లక్ష రూపాయల విరాళం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవ స్థానంకు హైదరాబాదు జూబ్లీహిల్స్ రాజేంద్ర ప్రసాద్ వర్మ దేవస్థానంకు నిత్య అన్నదాన పథకంనకు లక్ష రూపాయలు విరాళం అందజేశారు.

# ద్రావిడ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా వి.కిరణ్ కుమార్



**గుడుపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ వి. కిరణ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్శిటీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. రిజిస్ట్రార్‌గా నాకు బాధ్యతలు అప్పగించిన వి.సి ప్రొఫెసర్ దొర స్వామి ఉన్నత విద్యా శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయ భోధన, బోధనేతర సిబ్బంది పరిశోధక విద్యార్థులు నూతన రిజిస్ట్రార్‌కు అభినందనలు తెలిపారు.

# ఆన్‌లైన్‌లోనే రుణాల కోసం దరఖాస్తు సౌకర్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకులో రుణాల కోసం ఇకపై ఇబ్బందులు పడకుండా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రారంభించినట్లు తితిదే ఎంప్లాయిస్ బ్యాంకు అధ్యక్షులు వాసు, ఉపాధ్యక్షులు చీర్ల కిరణ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో లోన్ కోసం ఉద్యోగులు మాన్యువల్‌గా అప్లికేషన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగేదని.. ఇందుకోసం పే బిల్ క్లర్క్ వద్దకు, అధికారుల వద్దకు వెళ్లి సంతకాలు పెట్టించుకుని దరఖాస్తు చేసుకొనే పరిస్థితి ఉండేదని.. ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునే వెసులుబాటును ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఏడాది పాటు టీటీడీ అధికారులతో కూడిన కమిటీ ద్వారా అధ్యయనం చేసి నేడు అప్లికేషన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. లోన్ కోసం దరఖాస్తు చేసుకునే ఉద్యోగులు వెబ్‌సైట్‌లో సెల్ఫ్ లాగిన్ నుంచి అప్లికేషన్‌ను ఎంప్లాయిస్ బ్యాంకుకు పంపాలన్నారు. అప్లికేషన్ బ్యాంకులో ప్రింట్ తీసుకుని దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# చెవిరెడ్డి మాటలు హాస్యాస్పదం

**- 2019 ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని చెవిరెడ్డి కోరింది నిజం కాదా?**
**- పార్లమెంట్ అధ్యక్షులు సీఆర్ రాజన**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తనను వైసీపీలోకి పెద్దిరెడ్డి తీసుకువచ్చి ప్రోత్సహించారని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సీఆర్ రాజన్ అన్నారు. శనివారం తిరుచానూరులోని సి ఆర్ రాజన్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో తనకు మద్దతు ఇవ్వాలని తన అనుచరుడు గోవింద రెడ్డి ఇంటి ముందు వారం రోజులు నిరీక్షించిన రోజులు మరిచిపోయావా చెవిరెడ్డి అని ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్ర క్యాబినేట్ కార్పొరేషన్ పదవి ఇప్పిస్తానని ప్రమాణం చేసి మాట తప్పింది వాస్తవం కాదా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో చెవిరెడ్డి చేసిన దౌర్జన్యాల వల్ల తాను వైసిపిని వీడానని స్పష్టం చేశారు. తనకు పెద్దిరెడ్డికి ఎలాంటి సన్నిహిత సంబంధాలు లేవనన్నారు. పెద్దిరెడ్డి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినానికి గాడ్ ఫాథర్ అని చెవిరెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే నాని కారుపై చెవిరెడ్డి కొడుకు సమ్మెట దాడికి ప్రేరేపించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పులివర్తి నాని నిజాయితీగా ప్రజాసేవ చేయడానికి వచ్చారని, అలాంటి వ్యక్తి పై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. దొంగ దండాలు పెడుతూ ప్రజలను మోసం చేసే సంస్కృతి చెవిరెడ్డికే దక్కుతుందన్నారు. సొంత నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్డులను బాగు చేయకుండా వేలాది సిమెంట్ బల్లలను ఏర్పాటు చేసి కోట్లాది రూపాయల తుడా నిధులు చెవిరెడ్డి దోచుకున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కిషోర్ రెడ్డి, హరిరామ్ రెడ్డి, సాయి రాయల్, మునిరత్నం రెడ్డి, వాసు, మోహన్ రెడ్డి, చైతన్య, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# మత్తు టాబ్లెట్ల విక్రయాలపై చర్యలు తీసుకోండి

**: ఎస్పీకి టీఎన్ఎస్ఎఫ్ వినతి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మత్తు కలిగించే డ్రగ్ టాబ్లెట్లు, టానిక్‌లు విక్రయించి వారి నుంచి దోచుకుంటూ, యువతను పెడదో పెట్టిస్తున్న విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ డిమాండ్ చేశారు. ఇటీవల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎల్ సుబ్బరాయుడును జిల్లా పోలీస్ కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నేతలు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హేమంత్ రాయల్ మాట్లాడుతూ నగరంలో యువత మత్తు పదార్థాలు సేవించి రోడ్లపై స్టంట్‌లు చేస్తూ ప్రజలను, మహిళలను,



విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొంతమంది ఆకతాయిలు, మహిళా విశ్వవిద్యాలయం, మహిళా వసతి గృహాలు, శ్రీనివాస సేతు, జాతీయ రహదారులుపై విచ్చలవిడిగా ద్విచక్ర వాహనాలను ప్రమాదకరమైన స్టంట్లు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అర్ధరాత్రిలో శ్రీనివాస్ సేతుపై మద్యం సేవించి కాళీ మద్యం సీసాలు రోడ్డుపై పడేస్తున్నారు. అలాగే గంజాయి మత్తును తిరుపతిలోని మహిళ యువతను అలవాటు చేస్తున్నారు. ప్రమాదకరమైన స్టంట్లు చేయడమే కాకుండా వాటిని రికార్డులు చేసి సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తున్నారు. దీనిని చూసి మరికొందరు ఇలా చేయడానిని ప్రోత్సాహం చూపుతున్నారు. ఇలాంటి సోషల్ మీడియా అకౌంట్లు నిషేధించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా వారి నడుపుతున్న వాహనాలకు నంబర్ ప్లేట్లు కూడా అమర్చకుండా వ్యవహరిస్తున్నారని, అటువంటి వాహనాలను గుర్తించి సీజ్ చేయాలని కోరారు. నగరంలో పలు మెడికల్ షాపులు నందు ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మాత్రలు టానిక్లు అమ్ముతూ యువతను పెడదారి పట్టిస్తున్నారు. అలాంటి మందులు షాపులను గుర్తించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి మైలారి అశోక్, నగర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జానీ యాదవ్, భరత్, జ్ఞానేష్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పాశిం సమీక్ష

**గూడూరు, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి పనులపై ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సమీక్ష నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం మునిసిపల్ అధికారులు, వార్డు నాయకులుతో కలసి పలు అభివృద్ధి పనులకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణ పరిధిలో అభివృద్ధి పనులను గుర్తించి మొదలు పెట్టాలని సూచించారు. అదే సమయంలో రానున్న రోజుల్లో వర్షాలు ఎక్కువగా ఉంటాయని పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మురుగు కాల్వల శుభ్రం చేయాలని దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, నాయకులు నిమ్మకాయల నరసింహులు, తాతపూడి ఇశ్రాయేల్



కుమార్, దువ్వూరు రవీంద్ర రెడ్డి, వాటం బేటీ శివకుమార్, గురవయ్య, పరమేశ్వర గౌడ్, మహిళలు శ్రావణి, బారతమ్మ, శ్రీదేవి, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రిజిస్ట్రార్‌ను సన్మానించిన ఎంప్లాయిస్ అసోసియేషన్



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్ భూపతి నాయుడును శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ హాస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ భూపతి నాయుడుకు శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పి నాగరాజు, నాయకులు గిరి, లోకేష్, గౌతమి, గౌరీ, ముని కృష్ణారెడ్డి, అశోక్, సురేష్, ధనుంజయులు, వాణి, కృష్ణ, వనదాక్షి చెంగమ్మ, రాజేష్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు

# దేవస్థానం ఆదాయం పెంచండి!



**-ఆలయాధికారులు అనాలోచిత నిర్ణయాలు పక్కన పెట్టాలి**
**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులకు పలువురి విజ్ఞప్తి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారుల ఆలోచన ఎప్పుడు ఎటువైపు పోతుందో ఎలా వ్యవహరిస్తారో తెలియని పరిస్థితి. ఒక నిర్ణయం తీసుకునే ముందు పలు విధాల ఆలోచించాలి పలువురి అభిప్రాయాలు తెలుసుకోవాలి. ఆలోచించిన తర్వాత తప్పక అమలు చేయాలి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఆ విధంగా అమలు కాదు. ఏ కార్యక్రమం అయినా మొదలు పెడతారు మధ్యలో మానేయడం వారికి సహజ లక్షణంగా మారుతూ ఉన్నది. గత నాలుగు రోజులుగా స్వామి అమ్మవార్ల అర్థ మండపంలోకి వెళ్లాలంటే అనుమతి తప్పనిసరి చేశారు. ఇది మంచి నిర్ణయం అందరూ సంతోషించాల్సిందే. అందుకు తగినట్లుగా శాశ్వత నిర్ణయం చేసి ఉంటే మరింత బాగుండేది. ప్రముఖులు అర్థ మండపంలోకి వెళ్లాలంటే అధికారులు సిఫార్సు చేస్తున్నారు. కొందరు 200 రూపాయల టికెట్ కొనుగోలు చేస్తున్నారు. అర్థ మండపలోకి వెళ్లడానికి 500 రూపాయల ప్రత్యేక టికెట్లు ఎప్పటి నుంచో ఉంది. దాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తే ఎటువంటి సిఫార్సులు అవసరం లేదు. 500 రూపాయల ప్రత్యేక టికెట్లు తీసుకున్న వారిని ప్రత్యేక క్యూ లైన్ ద్వారా పంపే అవకాశం కూడా ఉంది. దీని కోసం రిజిస్టర్లు మెయింటైన్ చేయాల్సిన అవసరం లేదు. టికెట్లు చూపించిన వారిని ప్రత్యేక క్యూ ద్వారా స్వామి. అమ్మవార్ల అర్థ మండపంలోకీ అనుమతిస్తే దాని ద్వారా మరింత ప్రచారం జరిగి, ఆలయ ఆదాయం పెరుగుతుంది. అవినీతి తగ్గుతుంది. అధికారులు ఆ దిశగా ఆలోచించకుండా కేవలం 200 టికెట్ ద్వారా లేదా అధికారుల సిఫారసు ద్వారా అర్థ మండపంలోకి అనుమతిస్తున్నారు. అధికారుల పేర్లు చెప్పి కింది స్థాయి అధికారులు లేదా సిబ్బంది కూడా సిఫారసు ద్వారా అర్థ మండపంలోకి పంపే అవకాశాలున్నాయి. అటువంటి వాటికి అవకాశం ఇవ్వకుండా శాశ్వత చర్యలు చేపడితే ఆలయ ఆదాయం పెరగడం, అవినీతి తగ్గడం స్వామి అమ్మవార్లను బాగా దర్శించుకున్నామన్న సంతృప్తి భక్తులకు కలిగితే వారి ప్రచారం ద్వారా మరింత ప్రాచుర్యం పొందే అవకాశాలు ఉన్నాయి. ఏ అధికారి వచ్చినా, ఏ నాయకత్వం వచ్చినా ఈ కార్యక్రమాన్ని కొనసాగించే విధంగా దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# చిత్తూరు ఎంపీకి ఘనంగా సత్కారం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుని రాధే కన్స్ట్రక్షన్స్ అధినేత రాధేయ్ ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సత్కరించారు. చిత్తూరు పార్లమెంట్ సభ్యునిగా రెండు లక్షల ఇరవై మూడు వేల పైచిలుకు ఓట్లతో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ప్రసాద రావు కి రాధేయ్ కన్స్ట్రక్షన్స్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో రాధేయ్ కన్స్ట్రక్షన్స్ చైర్మన్ గా ఆ సంస్థకు సేవలందించిన ప్రసాద రావు స్ఫూర్తిని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేసి సంస్థ అభివృద్ధికి పాటుబడతామన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాధేయ్ కన్స్ట్రక్షన్స్ అధినేత రాధేయ్, వికాస్, టి భాస్కరరావు, కే నాగార్జున, ఎన్ లక్ష్మణ్ రామ్, వినోద్ రెడ్డి, మహమ్మద్ ఇలియాస్, చంద్రకాంత్, జి సురేష్, కె ప్రియదర్శిని, మూర్తి, బసవరాజు, హమ్మేద్, హరీష్, వర్మ, జగదీష్.. తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావును సన్మానిస్తున్న రాధేయ్ కన్స్ట్రక్షన్స్ సిబ్బంది

## విజయవాడ కనకదుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే బొజ్జల దంపతులు



కనకదుర్గమ్మ సేవలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** విజయవాడ కనక దుర్గమ్మ తల్లికి సారెను శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జలసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి శనివారం దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే దంపతులకు వేదపండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు.



## తెలంగాణ ముఖ్యమంత్రిని కలిసిన కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** హైదరాబాద్ నోవాటేల్ హెూటల్‌లో జరిగిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కుప్పం టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసారు. తెలంగాణలో ఉన్న కమ్మ కులస్తులు, ఆంధ్రుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఎమ్మెల్సీ రఘువర్తమారెడ్డి, ఎమ్మెల్సీ కల్యాణి, ఎమ్మెల్యే రాజు,నటుడు శ్రీకాంత్ ఫ్యామిలీ,తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సుధలు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.



# ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించండి

**- కమిషనర్ అదితి సింగ్**

**తిరుపతి నగరపాలకసంస్థ, మేజర్‌న్యూస్:** లినగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ అదితిసింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం తెల్లవారుజాము నుండి నగరంలో పారిశుద్ధ్య పనులను, పార్కుల నిర్వహణను హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. కార్పొరేటర్ ఆరణి సంధ్య ప్రజా ఫిర్యాదుల వేదికలో ఇచ్చిన వినతుల మేరకు ఎమ్మార్ పల్లి కూడలి, వైకుంఠపురం ఆర్చి, పార్కు, ఎమ్మార్ పల్లి పోలీసు స్టేషన్, న్యాయవాదుల కాలని, ఈ ఎస్ ఐ హాస్పిటల్, తదితర ప్రాంతాల్లోని డ్రెయినేజీ కాలువలు, త్రాగునీరు సరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పెద్ద సంఖ్యలో ప్రజలు వినతులు ఇస్తున్నారని, వాటిని అన్నింటినీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించామని అన్నారు. అలాగే మెజర్‌గా ఉన్న సమస్యలను తానే స్వయంగా పరిశీలించి పరిష్కరిస్తున్నామని అన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విష జ్వరాలు ప్రబలకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ముఖ్యంగా డయేరియా ప్రబలకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నామని అన్నారు. త్రాగునీటి సాంద్రత పరీక్షలు, అంగన్వాడీ కేంద్రాల్లో వడ్డించే ఆహారంలో పరీక్షలు ప్రతిరోజూ నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా నగరంలో అన్ని డ్రెయినేజీ కాలువల్లో చెత్త తొలగింపు కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ప్రజలు కూడా రోడ్లపైనే, కాలువల్లో చెత్త వేయకుండా మీ ఇంటి వద్దకు వస్తున్న తమ సిబ్బందికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని అన్నారు. వైకుంఠపురం పార్కుల్లో గ్రీనరీ పెంచాలని, ఆట వస్తువుల మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డి.ఈ. మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, డి.సి.పి. శ్రీనివాసులు, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతీ, తదితరులు ఉన్నారు.

# టీడీపీ నాయకులను విమర్శించే అర్హత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి లేదు

**- జిల్లా తెలుగుదేశం నాయకులు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పులివర్తి నాని ని, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్ ను విమర్శించే అర్హత చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి లేదని టీడీపీ జిల్లా తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని, టిడిపి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్ లు మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులని, పులివర్తి నాని గత వైకాపా ప్రభుత్వంలో తన గ్రానైట్ క్వారీ వ్యాపారాలు కొనసాగించుకోవడం కోసం మాజీ మంత్రి పెద్దిరెడ్డితో లాలూచీ పడ్డారని చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ జిల్లా అధ్యక్షుడిగా పులివర్తి నాని గత వైకాపా ప్రభుత్వం పాలనలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉన్నారన్నారు. ఎన్నికల మునుపు సి ఆర్ రాజన్ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం క్రియాశీలకంగా వ్యవహరించారని టిడిపి జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సి ఆర్ రాజన్ కు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ కార్యదర్శి జయచంద్ర నాయుడు, జిల్లా పార్టీ కార్యదర్శి బాబు నాయుడు, జిల్లా పార్టీ కార్యదర్శి మోహన్ రెడ్డి, నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాఫర్ బాయ్, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి గోపాల్, నగర పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు శంకర్, రాష్ట్ర బీసీ నాయకులు విజయ్ కుమార్, నియోజవర్గ బిసి సెల్ నాయకుల కృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా తెలుగుదేశం నాయకులు

## పేదలకు అందుబాటులో నిత్యావసర సరులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం లోని సచివాలయ సమీపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల విక్రయ కేంద్రాన్ని తహసిల్దార్ శ్రీనివాసులు ప్రారంభించారు. శనివారం ఉదయం విక్రయ కేంద్రం ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు తక్కువధరలకు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక విక్రయ కేంద్రాన్నిప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టాభిరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, దాసరి రాము పాల్గొని ప్రజలకు అందజేశారు. ఈ కేంద్రాల ద్వారా బియ్యం, కంది పప్పు వంటి నాణ్యమైన నిత్యావసరాలను తక్కువ ధరలకు అందిస్తుందని, ఈ సదవకాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజా, సురేష్, మధు, సుబ్బయ్య, మురళి, జగదీష్, చిన్న, వీఆర్వో రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ గ్రామ సభలు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తూర్పకనుపూరు, బల్లవోలు గ్రామాల్లో 16వ విడత ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహించారు. శనివారం నిర్వహించిన గ్రామ సభల్లో ఎస్ఆర్‌పి రవి, ఎస్‌టిఎం కూనయ్య, ఎపిఓ గిరిబాబు, ఇసి తదితరులు పాల్గొన్నారు. ఈ సభల్లో గ్రామాల్లో చేపట్టిన పనులు, కూలీల చెల్లింపు తదితర అంశాలపై చర్చించారు. సమావేశాలకు ఆయా గ్రామ సర్పంచ్‌లు అధ్యక్షత వహించారు.

## చిన్న వయస్సు నుంచే పిల్లల్లో క్రమశిక్షణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రులు పిల్లలకు చిన్న వయస్సు నుంచే క్రమ శిక్షణ అలవర్చుకునేలా చూడాలని సిడిపిఓ మెహబూబి తెలియ చేశారు. శనివారం పట్టణ పరిధిలోని అశోక్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లల పట్ల కొందరు వ్యవహరిస్తున్న తీరు సభ్య సమాజం తలదింవచుకునే విధంగా ఉందన్నారు. ఇలాంటి సంఘటనల నుంచి పిల్లలను రక్షించుకునేందుకు కుటుంబ సభ్యులు తమ పిల్లలకు ఎదుటి వ్యక్తులు వ్యవహరించే (గుడ్ టచ్-బ్యాడ్ టచ్) తీరుపై అవగాహన కల్పించాలన్నారు. చెడుగా వ్యవహరిస్తే ఇంట్లో తల్లదండ్రులకు చెప్పే విధంగా వారికి ధైర్యం కల్పించాలన్నారు. బాల్య విహాలు అరికట్టేందుకు తల్లిదండ్రులు సహకరించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ నివాస ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమల నియంత్రణకు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిపిఓ జ్యోతి కిరణ్, సూపర్‌వైజర్ స్వరూపరాణి, ఎంఎఎస్‌కె కోమలి, కార్యకర్తలు ఆయాలు, చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన కమిషనర్‌ను కలిసిన టీడీపీ నాయకులు



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీకి నూతనంగా బాధ్యతలు తీసుకున్న కమిషనర్ శ్రీనివాసరావుని టీడీపీ నేతలు కౌన్సిలర్‌లు, వాణిజ్య విభాగం కార్యదర్శి శివ శనివారం మర్యదపూర్వకంగా కలిసారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని కౌన్సిలర్‌కు కమిషనర్‌కు వివరించారు. మున్సిపాలిటీ పరిదిలో అభివృద్ధి పనులపై చర్చించిన అనంతరం నూతన కమిషనర్ శ్రీనివాసరావును కౌన్సిలర్‌లు సోముశేఖర్, వేలు, సురేష్ కుమార్, జాకీర్‌లు పూల భోకేతో సన్మానించారు.

## మునెమ్మ, శిల్ప భౌతిక కాయానికి నివాళులు అర్పించిన జనసేన నేతలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపిశెట్టిపల్లి పంచాయతీ ఈదువారిపల్లి గ్రామానికి చెందిన మునెమ్మ, కార్వేటినగరం మేజర్ పంచాయతీ బంద్రేవు ఏ ఏ డబ్ల్యూ గ్రామానికి చెందిన శిల్ప అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహాలకు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగం ధర్ మృతదేహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు భానుచంద్రారెడ్డి, కార్వేటి నగరం మండల బీసీ సెల్ అధ్యక్షులు మాదాసి వెంకటేష్, కార్వేటినగరం మండల బూత్ కన్వీనర్ బండి సురేష్ రెడ్డి, యువజన నియోజకవర్గ కార్యదర్శి అన్నామలై, కార్వేటి నగరం టౌన్ కార్యదర్శి మహేంద్ర పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పులివర్తి నానిపై బురద జల్లే కుట్రలు

**- అభివృద్ధిని ఓర్వలేక అవినీతి ఆరోపణలు : టీడీపీ నేతలు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** గత రెండు రోజులుగా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ఎమ్మెల్యే పులివర్తి నాని పై బురద జల్లే కుట్రలు పన్నుతున్నారాని టీడీపీ సీనియర్ నాయకులు కుమార రాజా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ముడిపల్లి సురేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గౌస్ భాష, బాలకృష్ణలు ఆరోపించారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. అవినీతికి పాల్పడి ఉంటే సిట్ విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. ఆ లేఖకు స్పందించి చంద్రబాబు సిట్ విచారణకు ఏర్పాటు చేశారు. ఇంతలో సిట్ బృందంలో నాని బంధువులు ఉన్నారని చెవిరెడ్డి ఆరోపించడం శోచనీయం, దౌర్భాగ్యమన్నారు. కౌంటింగ్ కు ముందు రోజు ఎమ్మెల్యే పులివర్తి నాని పై హత్యాయత్నం జరిగినప్పుడు మా పార్టీకి చెందిన 37 మందిపై 307 కేసులు పెట్టారు. మా పార్టీ నాయకులపై అన్యాయంగా కేసులు పెట్టారని పులివర్తి నాని ఆరోపించారు. అధికారులు నిష్పక్షపాతంగా విచారించి, ఆధారాలతో కేసులు పెట్టారని చెవిరెడ్డి చెప్పడం జరిగింది. అప్పుడు అధికారులు తప్పు చేయరన్న చెవిరెడ్డి ఇప్పుడు సిట్ బృందంలో అధికారులపై ఆరోపణలు చేయడం దుర్మార్గం. చెవిరెడ్డి రెండు విధాలుగా మాట్లాడడం ఇప్పటికైనా మానుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మాకు తెలుగుదేశం పార్టీ అహింస, క్రమశిక్షణ, నిజాయితీతో పనిచేయడం మాత్రమే నేర్పించింది. దౌర్జన్యాలు, రాక్షసత్వాలు మాకు నేర్పలేదు. మీ కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పై కేసు నమోదైనందుకు మీరు ఏవిధంగా బాధనడుతున్నారో.. అదే ఆనాడు అనవసరంగా 37మంది మా నాయకులపై 307 కేసులు నమోదు చేయిస్తే ఇంకెంత బాధపడి ఉంటారన్న అంశాన్ని గ్రహించాలి. మా నాయకుడు అవినీతికి పాల్పడ్డడా.. మీరు అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడ్డారా.. తెలుసుకోవాలంటే చంద్రగిరి గ్రామ దేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో సత్యప్రమాణానికి సిద్దం కావాలి. పులివర్తి నాని గెలిచిన తర్వాత నుంచి నియోజకవర్గంలో అన్ని మండలాల అభివృద్ధి పై దృష్టి కేంద్రీకరించారు. ఎలాగైనా నానిని డైవర్ట్ చేయాలనే దురుద్దేశంతో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇలాంటి అవినీతి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. మా పార్టీలో నాయకులకు ఏ పదవులు ఎవరికి ఇవ్వాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు బాగా తెలుసని, దయచేసి మా గురించి ఆలోచించవద్దని హితవు పలికారు.

## ప్రజలకు మరింత విస్తృత సేవలు

**- రీజనల్ మేనేజర్ అమర్నాథ్ రెడ్డి**




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తమ ఖాతాదారులతోపాటు ప్రజలందరికీ బ్యాంకు ద్వారా సేవలు విస్తృతం చేయనున్నట్లు తిరుపతి రీజనల్ మేనేజర్ అమర్నాథ్ రెడ్డి తెలిపారు. శనివారం టీపి ఏరియాలోని బరోడా బ్యాంకు 117వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలను రీజనల్ మేనేజర్ అమర్నాథ్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడా సెక్రెటరీ వెంకట్ నారాయణ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. దేశంలోనే అతిపెద్ద రెండవ బ్యాంకుగా బరోడా బ్యాంక్ నిలిచిందని, బ్యాంకు సేవలు మరింత విస్తరించి ప్రజల మన్ననలను పొందలని ఆకాంక్షించారు. బరోడా బ్యాంక్ రీజనల్ మేనేజర్ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు సేవలు విస్తృతం చేసేందుకు అనేక కొత్త శాఖలు రాయలసీమ ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే తక్కువ వడ్డీ రేట్లతో హెూమ్, కారు, చిన్న మధ్యతరగతి పరిశ్రమలు, వ్యవసాయ రంగాలు, విద్యా, ఆభరణాల పైన రుణాల అందిస్తున్నట్లు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా వారం రోజులు పాటు హెల్త్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. బ్యాంకు వ్యవస్థాపక వార్షికోత్సవం సందర్భంగా టిపి ఏరియా నుంచి కేటి రోడ్డు వరకు బ్యాంకు అందిస్తున్న సదుపాయాలను ప్రజలకు వివరిస్తూ బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బరోడా బ్యాంకు డిప్యూటీ రీజినల్ మేనేజర్ బి ప్రసాద్, చీఫ్ మేనేజర్ కార్యం మునిశేఖర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి రైతుకి పచ్చ రొట్టి విత్తనాలు పంపిణీ చేయాలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్ ప్రసాద్ రావుని శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ లో డిస్టిక్ మేనేజర్ ఏపీ సీడ్స్ సంపత్ ని కలిసి పచ్చిరొట్ట ఎరువుల సరఫరా గురించి ఆరా తీశారు. వర్షాలు పడుతున్నందువల్ల పచ్చిరొట్ట ఎరువులు రైతులకు అవసరం కనుక తొందరగా రైతు సేవా కేంద్రములకు పంపించవలెను తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎవో పొయ్య రైతు సేవా కేంద్రంలో కౌలుదారు గుర్తింపు కార్డు రైతుకు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ పి పి ధనంజ రెడ్డి, ఏడిఏ రమేష్ రెడ్డి. వ్యవసాయ అధికారులు సుధాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# ప్రజానేత ఎమ్మెల్యే పాశింకు రుణపడి ఉంటాం

**- మాజీ మండలాధ్యక్షులు ఉద్దూరు రాజగోపాల్**

**చిట్టమూరు మేజర్ న్యూస్:** మండలంలోని ఈశ్వరవాక,అరవపాళెం పంచాయితీలలో శుక్రవారం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు విచ్చేసిన గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఈశ్వరవాక అభివృద్ధికి వరాలు ఇవ్వడంపై మాజీ మండలాధ్యక్షులు ఉద్దూరు రాజ గోపాల్ హర్షం వ్యక్తం చేసి,కృతజ్ఞతలు తెలిపారు.నాడు తెదేపా పాలనలో పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్దే తప్ప,ఐదేళ్ల వైకాపా పాలనలో పంచాయితీలో అణువంత అభివృద్ధి కూడా జరగలేదన్నారు.పేదలు, అట్టడుగు సామాజిక వర్గాలు ఎమ్మెల్యేకు అండగా నిలిచారన్న ఆయన అంబేద్కర్ ఆశయాలకు, అణగారిన సామాజిక వర్గాల అభ్యున్నతికి పనిచేస్తానన్న ప్రజా నాయకుడు పాశిం సునీల్ కుమార్ కు రుణపడి ఉంటామన్నారు. దళితులు,పేదల పక్షపాతిగా పేరొందిన సునీల్ పేదల గుండెల్లో ఉన్నారని,ఎమ్మెల్యే మెజారిటీలో అణగారిన సామాజిక వర్గాల ఓట్లే కీలకంగా పట్టు సాధించి,పట్టం కట్టి,నీరాజనం పలికారన్నారు. శనివారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ గెలుపుకు ఈశ్వరవాక పంచాయితీలో క్రియాశీలకంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన ఉద్దూరు రాజగోపాల్ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ, భవిష్యత్తులో మరింత మెజారిటీకి తన వంతుగా కష్టపడి పని చేస్తామన్నారు.



## హెల్మెట్‌తో ప్రాణరక్షణ సురక్షిత ప్రయాణం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** హెల్మెట్ ధరించడం ద్వారా సురక్షత ప్రయాణం సాగించి, తద్వారా తమ కుటుంబానికి భరోసాగా నిలవాలని తిరుపతి టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవులు మునిరెడ్డి పిలుపునిచ్చారు. ఆగస్టు ఒకటి నుంచి వాహనదారులు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. శనివారం అసోసియేషన్ నెలవారి సమావేశంలో భాగంగా మొదటగా హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహనాలలో మెకానిక్స్ ర్యాలీ చేస్తూ నగరంలో ప్రజలకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా కమిటీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా సభ్యులు ఇచ్చిన హామీ మేరకు తొలి దశగా 35 మంది సభ్యులకు అసోసియేషన్ ద్వారా పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందన్నారు. మిగిలిన సభ్యులకు మూడు నెలలలో అసోసియేషన్ ఇన్సూరెన్స్ చేయించి వారికి వారి కుటుంబాలకు భరోసా కల్పించే బాధ్యత తీసుకుంటుందన్నారు. సభ్యులందరూ సంఘ నిబంధనల మేరకు వ్యవహరిస్తూ సంఘ అభివృద్ధికి సభ్యులు సంక్షేమానికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి జలంధర్, ప్రతినిధులు లక్ష్మారావు, గురు, ప్రభు, మల్లేశ్వర్, కమిటీ ఇన్చార్జ్ సోమశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన బీగల రమేష్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలా నికి చెందిన జాండ్లపేట పంచాయతీ కేపీ అగ్రహారం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి బీగల రమేష్ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని, విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాం అందించారు. అనంతరం జీడి నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణం లోని నారాయణ పాఠశాలలో చిత్తూరు జిల్లా నారాయణ పాఠశాల ఎ.జి.ఎం ర వీంద్ర పణి కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కుప్పం డి,ఎస్పీ శ్రీనాథ్ , నారాయణ పాఠ శాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ పర్యావ రణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డి. ఎస్పీ మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా మంచి ఆక్సిజన్ స్వీకరించాలంటే ఎన్ని కోట్లు ఖర్చు పెట్టిన స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకోలేమన్నారు. కాని ఒక చెట్టు ద్వారా ఎంతో స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకోవచ్చని, పచ్చని చెట్లువల్ల పర్యావరణానికి మేలు జరుగు తుందని, వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి అన్నారు. మొక్కలను నాటి వాటిని పరిరక్షిం చవల సిన బాధ్యత భవిష్యత్ తరాలకు బాటలు వేయగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రసాద్, హై స్కూల్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్, కాలేజీ ఏజీఎం బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్, ఎఓ నరేష్, ఎడి ప్రదీప్, విద్యార్థులు ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య సమస్యల పరిష్కారానికి నవజీవన్ సంస్థ కృషి




**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సమాజంలో ప్రజల ఆరోగ్య,సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నవజీవన్ సి.సి సంస్థ మేనేజర్ కె. బాలాజి పేర్కొన్నారు. నాయుడుపేట పట్టణంలోని సంజయ్ గాంధీ కాలనీలో శనివారం నవజీవన్ సి.సి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అడ్వకసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ మేనేజర్ కె.బాలాజీ మాట్లాడుతూ సంజయ్‌గాంధీ కాలనీ ప్రాంత ప్రజలకు ఆరోగ్య,సామాజిక సమ స్యల పరిష్కారం కోసం తమ సంస్థ పనిచేస్తుందని తెలియజేశారు. ఈ ప్రాంత సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు నవజీవన్ సి.సి సంస్థ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ సీసీ సంస్థ సిబ్బంది ఎం.లక్ష్మీ, కె భారతి, కె.చెంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గురు పూర్ణిమ సందర్భంగా భజన కోలాటాలు

**గూడూరురూరల్, మేజర్‌న్యూస్ :** గూడూరు షిర్డీ సాయిబాబా మందిరం నందు శనివారం రాత్రి గురు పౌర్ణమి సందర్భంగా భజన కోలాటాలు నిర్వహించారు. గూడూరు యోగ నరసింహ కోలాటం భజన మండలి ఆధ్వర్యంలో స్థానిక మహిళలు, చిన్నారులు కోలాటం, భజన కార్యక్రమాలను నిర్వహించారు. కోలాట కార్యక్రమాన్ని ఉమ మహాలక్ష్మి, ఎస్ఎల్ఎన్ స్వామి పర్యవేక్షించారు. సాయి నాథుని స్మరిస్తూ నిర్వహించిన భజన, కీర్తనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



## ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**- ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్ఈ సురేంద్ర నాయుడు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమని ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్.ఈ సురేంద్ర నాయుడు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో వినియోగదారులకు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కావలసిన చర్యలు తీసుకునేందుకు ఎస్పీడీసీఎల్ ఎస్సీ సురేంద్రబాబు అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా శనివారం కుప్పం రెస్కో కార్యాలయాన్ని సందర్శించి నిరంతరాయ సరఫరాకు చేపట్టాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సురేంద్ర నాయుడు విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎక్కడా విద్యుత్ సరఫరాలో చిన్న సమస్య తలెత్తుకుండ సరఫరా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.కుప్పం నియోజకవర్గంలోని అన్ని సబ్ స్టేషన్లను పరిశీలన చేస్తున్నామని, ప్రతి సబ్ స్టేషన్ కు ఇంటర్ లింకింగ్ లైన్ల ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మూడు నెలలలో ప్రణాళికలు రూపొందించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్య తీసుకుంటామన్నారు. ఎక్కడైనా ఫీసు లు సరిగ్గా లేకపోతే ఫీజులు మార్చుకోవాలన్నారు. విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. విద్యుత్ వినియోగ దారులకు గ్రీవెన్స్ ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏదైనా విద్యుత్ సమస్యలు ఉంటే 1919 నంబర్ కు కాల్ చేయాలన్నారు.కుప్పం నియోజకవర్గంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాలపై దృష్టి సారించిన విద్యుత్ యంత్రాంగంలో వోల్టేజీ సమస్యను రూపు మాపేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెస్కో ఎం.డీ సోము శేఖర్, డి.ఈ మధన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని మోదీ ఫొటోను ప్రదర్శించాలి

**- బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రదర్శనగా ఉంచాలని ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని బిజెపి సీనియర్ నాయకులు చిట్టి బాబు కొల్లా కోరారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు మాట్లాడుతూ రాజ్యాంగ అధికరణల మేరకు, గ్రామ స్థాయి లోని 27 అభివృద్ధి శాఖలకు కేంద్రం లోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం, ఆర్థిక సంఘ నిధుల ద్వారా, గ్రామ, పట్టణ స్థాయి వరకు వివిధ పథకాల పేరుతో నిధులు విడుదల చేస్తుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ అధినేత అయిన దేశ ప్రధాని ఫోటోను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉంచాలి. ఇది అనాధిగా వస్తున్న సాంప్రదాయం కూడా. స్వాతంత్రం వచ్చిన తర్వాత విద్యాసంస్థల నుండి ప్రభుత్వ కార్యాలయాల వరకు దేశ మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ ఫోటోలు ఉండడం మనం చూసాం. ఈ నేపథ్యంలో ఎన్డీఏ ఓటమి ప్రభుత్వం ఉన్న మన రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఉండే విధంగా ముఖ్యమంత్రి తగిన ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

### సూర్య వార్తకు స్పందన

## ఉపాధ్యాయుడిని విచారించిన మండల విద్యాధికారి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆమినిగుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెూంవర్క్ రాయలేదని ఐదవ తరగతి చదివే బాలికను ఉపాధ్యాయుడు చితకబాదిన విషయం తెలిసినదే. ఈ విషయంపైన శనివారం మండల విద్యాశాఖ అధికారి కేశవరెడ్డి పాఠ శాలను సందర్శించి, బాలిక సంరక్షకులను పిలిచి,సదరు ఉపాధ్యాయుని సమక్షంలో విచారణ చేశారు. మండల విద్యాశాఖ అధికారి పాఠశాలకు విచ్చేశారని తెలిసిన కొందరు తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకుని సదరు ఉపాధ్యాయుడు ఇదివరకే మూడు నాలుగు సార్లు ఇలా చేశాడని, ఇక ఈ ఉపాధ్యాయుడు మాకు వద్దని చెప్ప డంతో, ఉపాధ్యాయుడు కూడా ఇక ఈ పాఠశాలలో పనిచేయను అన డంతో మండల విద్యాశాఖ అధికారి ఆ ఉపాధ్యాయుడు రమేష్‌ను తీవ్రంగా హెచ్చరించి, ఇక మీదట ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే చట్టపరమైన, శాఖా పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించాడు, తర్వాత పాఠశాల రికార్డులు తనిఖీ చేశారు.



## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను వెదు రు దాము ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. మధ్యాహ్నం విద్యార్థులకు అం దించే భోజనాన్ని రుచి చూశారు. నాణ్యత పై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆరోగ్యకర మైన ఆహారాన్ని విద్యార్థులకు అందించ డమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనంతరం పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యార్థినికి సత్కారం



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని టీ.సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ స్థాయి స్కాలర్ షిప్‌కు 9 వ తరగతి విద్యార్థిని వర్షిణి ఎంపికైంది. ఈ సందర్భంగా ఆమె తల్లి సావిత్రి సమక్షంలో ప్రధానోపాధ్యాయులు పద్మనాభ రాజు, ఉపాధ్యాయులు శనివారం సత్కరించారు. టీ. సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన తల్లి తండ్రుల సమావేశంలో జాతీయ స్థాయిలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ సర్టిఫికేట్‌ను వర్షిణికి అందచేయడం జరిగింది. ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకొని, డ్రాపవుట్ల సంఖ్యను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పథకాన్ని అమలు చేస్తోంది. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకూ చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా ఈ స్కాలర్‌షిప్‌ను అందిస్తోంది. ఈ సంధర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మనాభ రాజు మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులు జాతీయ స్థాయి స్కాలర్ షిప్ లను, 10వ తరగతి విద్యార్థులు ట్రిబుల్ ఐఐటిలో సీట్లు సాధించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను నిర్ణయించుకొని చదవాలని అన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలను ఉన్నత స్థాయిలో ఎదగడానికి ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తల్లితండ్రులు జాతీయ స్థాయిలో స్కాలర్ షిప్ సాధించిన వర్షిణి ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానపాధ్యాయులు పద్మనాభ రాజు, ఉపాధ్యాయులు,తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# ప్రజల పట్ల పోలీస్ శాఖ స్నేహభావంగా మెలగాలి

## ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రజల పట్ల పోలీస్ శాఖ స్నేహ భావంగా మెలగాలని చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు అన్నారు. శనివారం మండల కేంద్రమైన పెనుమూరులోని పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైం రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీసుస్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న వాహనాలను త్వరగా డిస్పోస్ చేయాలని. మండల హెడ్ క్వార్టర్‌లో, రహదారులపై ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘన పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి సూచించారు. అదేవిధంగా డ్రంకన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై స్థానిక కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించి, విద్యార్థులను చైతన్య పరచాలన్నారు. అనంతరం హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్‌మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సిఆర్‌పిసి, తదితర కేసుల రికార్డ్స్‌ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులువాటి పురోగతిపై కేసుల ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉంచకుండా సత్వరపరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా స్టేషన్ అధికారులను ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు మరియు పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. స్టేషన్‌లోని క్రైమ్ రికార్డ్స్‌ను, కేసు డైరీ, రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్ లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్ధవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠినశిక్ష పడేలా చెయ్యాలని సూచించారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లోని, అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు. అదే విధంగా పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద, హెూటల్స్ లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, అదే విధంగా రాత్రి, పగలు బీట్ల పనితీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలు తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా రౌడీషీటర్ల కదలికలు మరియు కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, 174 సిఆర్‌పిసి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భూ వివాదాలు, పాత గొడవలు మొదలైన వాటిని లిస్ట్ అవుట్ చేసి ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ సర్కిల్ సీఐ కుల్లయప్ప, చిత్తూరు పట్టణ తాలూకా ఎస్ఐ ఉమామహేశ్వర్ రెడ్డి, పెనుమూరు ఎస్ఐ లోకేష్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అక్రమంగా ఎర్రచందనం దుంగలు రవాణా చేయడానికి సిద్ధంగా ఉంచిన 8 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు.




టాస్క్ ఫోర్సు ఎస్పి ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచన మేరకు ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్ శుక్రవారం స్థానిక అటవీ శాఖ సిబ్బందితో కలసి సానిపాయ బేస్ క్యాంపు నుంచి రాయవరం మీదుగా ఆవుల దారి, సరస్వతి కటువ, ముదుంపాడు అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టారు. లోమోర నిషేధిత అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుంటూ వెళుతూ కనిపించారు. వారిని హెచ్చరించి చుట్టుముట్టగా, వారు దుంగలను పడేసి పరారయ్యారు. అయితే టాస్క్ ఫోర్సు సిబ్బంది వారిని వెంబడించి, ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. మిగిలిన వారు చిమ్మ చీకట్లో పరారయ్యారు. పట్టుకున్న వ్యక్తిని తమిళనాడు తిరువన్నామలై జిల్లా అత్తిపట్టు, వీరప్పనూరు పంచాయితీకి చెందిన రమేష్ (32)గా గుర్తించారు. అతనను అరెస్టు చేసి ఆ ప్రాంతంలో పడి ఉన్న 8ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌లో సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యేకి ఆత్మీయ కృతజ్ఞత సభ

### 5, 6, 7, 8, 9 డివిజన్‌ల క్లస్టర్ ఇంచార్జీ జేబి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ

### 12 క్లస్టర్‌లలో ముగిసిన ఎమ్మెల్యే కృతజ్ఞతా సభలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణంలోని 5, 6, 7, 8, 9 డివిజన్లలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ జేబీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం కృతజ్ఞత సభ నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ డివిజన్లలో ప్రణాళిక బద్ధంగా పోల్ మేనేజ్మెంట్ బాగా జరిగిందని, జేబి శ్రీనివాస్ క్లస్టర్‌లో తిరుపతిలోని ఇతర కష్టర్ల కన్నా అత్యధిక మెజార్టీ వచ్చిందన్నారు. ఎన్డీఏ కూటమిశ్రేణులు ఎన్నో ఇబ్బందులలో ఎన్నికలను ఎదుర్కొన్నారు. భారీ మెజారిటీ తెప్పించిన మీ అందరికీ కృత్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిలు ప్రజలను చాలా ఇబ్బందులు పెట్టారన్నారు. 60 రోజుల్లో 62వేల ఓట్లు రావడానికి మీ అందరి కృషి మరువలేనిదన్నారు.

**నా గెలుపు తిరుపతి ప్రజలది...** భారీ మెజారిటీతో గెలిపించిన ఎన్డీఏ కూటమి శ్రేణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా. తిరుపతిలో ప్రశాంతవాతావరణం, అభివృద్ధి జరగాల్సి ఉంది. తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డికి ప్రజా బలం లేదు. ఒకసారి వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు, మరొక్కసారి జగన్ సిఎం అయినప్పుడే కరుణాకర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యారు. దొంగ ఓట్లతో గెలవాలని కరుణాకర్ రెడ్డి చూసినా ప్రజలు తిరస్కరించారు. దొంగ ఓట్ల కేసును సిఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకెళ్లి కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిలకు శిక్ష పడేలా చేస్తా. టిడిఆర్ బాండ్ల స్కాంపై విజిలెన్స్ విచారణ చేయాలని సిఎం, డిప్యూటీ సీఎంలను కోరుతా. గత ఐదేళ్లలో ఎవరైతే ఎన్డీఏ శ్రేణులను ఇబ్బందులు పెట్టారో వాళ్ళు శిక్ష అనుభవిస్తారు. ఐదేళ్లలో ఎన్డీఏ శ్రేణులపై పెట్టిన కేసులను సీఎంకు చెప్పి ఎత్తివేయిస్తా. క్లస్టర్ ఇన్‌చార్జ్ జేబీ.శ్రీనివాస్ మాట్లాడుతూ కరుణాకర్‌రెడ్డి పెట్టిన ఇబ్బందులే మాలో కసిని నింపాయన్నారు. టిడిపి కార్యకర్తలు వాళ్ళ బెదిరింపులకు భయదలేదు. ఐదేళ్ళు గత ప్రభుత్వం ఎన్నో కష్టాలు పెట్టినా పార్టీ వెంట నిలబడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన్నారు.





# సామాన్య భక్తులకు పెద్దపీట

### తిరుమల పవిత్రతను పెంపొందించేలా చర్యలు

### టీటీడీ ఈఓ జె.శ్యామలరావు



**తిరుమల, మేజర్‌న్యూస్:** ప్రపంచం నలుమూలల నుండి ప్రతి రోజు వేలాదిగా తిరుమలకు విచ్చేసే సామాన్య భక్తులకు మరింత సౌకర్యవంతంగా దర్శనం, వసతి, అన్న ప్రసాదాలు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు టీటీడీ ఈఓ జె.శ్యామలరావు చెప్పారు. అదేవిధంగా తిరుమల పవిత్రతను మరింతగా పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈఓ తెలిపారు. తిరుమల గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, తిరుమలలోని అన్ని విభాగాలను నెలరోజుల పాటు క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో ప్రతిరోజు రెండు లక్షల మంది భక్తులకు అందిస్తున్న అన్న ప్రసాదాలు, పాలు, తాగునీరు నాణ్యతను మరింత పెంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఉదయం అల్పాహేరం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలలో భక్తులకు అందించవలసిన ఆహార పదార్థాలను నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకోసం ప్రముఖ ఆహార పదార్థాల తయారీ నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసి, వారు సూచించిన విధంగా అన్నప్రసాద భవనంలో సిబ్బందిని పెంచడం, వంటశాలల ఆధునీకరణ, మెరుగైన పారిశుధ్య నిర్వహణ అంశాలపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్నప్రసాదాలలో వినియోగించే ముడి సరుకుల నాణ్యతను మరింత పెంపొందించేందుకు ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్‌–ఎస్ఏఐ) వారి సహకారంతో అత్యాధునిక నూతన ల్యాబ్‌ను తిరుమలలో ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.

ఇటీవల తిరుమలలో ఫుడ్ సేఫ్టీ విభాగం (ఎఫ్ఎస్‌డి) వారు ఏర్పాటు చేసిన మొబైల్ ల్యాబ్‌లో 80రకాల పదార్థాలను పరీక్షించవచ్చని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం నారాయణగిరి క్యూలైన్ల వద్ద ఆరు వేల మంది వేచి ఉండేలా నూతన షెడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగు నీరు, పాలు, అన్నప్రసాదాలు, పారిశుధ్య నిర్వహణ, తదితర అంశాలను ఎప్పటికప్పుడు పరివేక్షించేలా ప్రత్యేకంగా ముగ్గురు ఏఈఓలకు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. క్యూలైన్లలో మూడు చోట్ల అన్న ప్రసాదాలు అందించేందుకు కౌంటర్లు, అదనపు మరుగు దొడ్లు ఏర్పాటు చేశామన్నారు. శ్రీవారి అన్నప్రసాదాలు, లడ్డు ప్రసాదాల నాణ్యతను మరింత పెంచేందుకు ఫుడ్ సేఫ్టీ విభాగం స్టాండర్డ్స్ ప్రకారము నాణ్యమైన నెయ్యి, ముడి సరుకులు కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. తిరుమలలో హెూటల్ నిర్వాహకులు టీటీడీ నిబంధనల ప్రకారం ఆహార పదార్థాల తయారీ, నాణ్యత, రేట్లు ఉండాలన్నారు. హెూటల్ లీజు దారులు సబ్ లీజుకు ఇవ్వకూడదని, తదితర అంశాలతో నూతన పాలసీని తీసుకురానున్నట్లు తెలిపారు. టీటీడీ ఐటి వ్యవస్థను మరింత బలోపేతం చేసి ఆర్జిత సేవలు, దర్శనం, వసతి తదితర సేవల బుకింగ్‌లో లోపాలను సరిదిద్దుతామన్నారు. గతంలో వారానికి 1.05 లక్షలు ఇస్తున్న ఎస్ఎస్‌డి టోకెన్లను, భక్తులు క్యూలైన్లలో వేచి ఉండే సమయం తగ్గించేందుకు ప్రస్తుతం 1.47 లక్షలు ఇస్తున్నామని, వీటిని మరికొంత పెంచేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో జేఈఓ వీరబ్రహ్మం, సిపిఆర్ఓ డా.రవి పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# మీడియాను దూషించడం హేయమైన చర్య

**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్ వెంకటీల**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** సమాజాభివృద్ధి కోసం నిస్వార్థ సేవ అందించే మీడియా ప్రతినిధులను, మీడియా సంస్థలను వైకాపా పార్టీ సీనియర్ నాయకులు రాజ్యసభ సభ్యుడుగా ఉన్నటువంటి విజయ సాయి రెడ్డి పత్రిక విలేకరుల సమావేశం లో ఆయన పై వచ్చినటువంటి ఆరోపణల ను ఖండించడంలో భాగంగా లో మీడియా అధిపతులు కొందరిపైన కొన్ని మీడియా సంస్థలు పైన దారుణంగా మాట్లాడడం హేయమైన చర్య అన్నారు. ప్రధానంగా మహా న్యూస్ చైర్మన్ వంశీకృష్ణ ను ఉద్దేశించి తీవ్రమైన పదజాలంతో దూషించడం ప్రజాస్వామ్యంలో తగదన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తి, రాజకీయ ప్రతినిధులు ప్రజాస్వామ్యంలో ఇలా వ్యవహరించడం తగదన్నారు.

# డీఈవోకి ఎంప్లాయిస్ అసోసియేషన్ అభినందనలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఇటీవల టిటిడి విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజ నాయుడుకు టీటీడీ జనరల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు అభినందనలు తెలిపారు. ఈ మేరకు శనివారం డీఈవో ను మర్యాదపూర్వకంగా కలిసి టీటీడీ విద్యాసంస్థలు, వసతి గృహాలు, స్కూళ్లల్లో ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. డీఈవో సానుకూలంగా స్పదించి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం డీఈవో ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. టీటీడీ జనరల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమ్మిడి ముని వెంకటరెడ్డి ప్రధాన సెక్రటరీ కె.బట్ట, రవి కుమార్, కరుణాకర్, గీత, చెన్నయ్య, లోకేష్, రేవంత్ తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# రాజనాల బండపై సత్య ప్రమాణాల జోరు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజనాలబండపై శనివారం సత్యప్రమాణాల జోరు కొనసాగింది. ఈ ప్రాంతం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి రాజనాలపై వెలసిన ప్రసన్న ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. కొందరు సొమ్ము పోగొట్టుకున్న వారు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. అనుమానితులు అధిక సంఖ్యలో తరలివచ్చి సత్య ప్రమాణానికి పూనుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయాన్నే అభిషేకము అలంకరణ గావించారు. సత్య ప్రమాణాలకు వచ్చిన భక్తులు స్వామి వారి మహిమలు తెలుసుకొని ప్రమాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్యోధన దుశ్యాసన వధ

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ లో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో తిరుణాల సందర్భంగా శనివారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవారికు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంది వాహనంపై శివపార్తులు ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద రెడ్డమ్మ భాగవతాధారిని చవట గుంట వారిచే హరికథ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి ఆలయం వద్ద దుర్యోధన దుశ్యాసన ఘట్టాన్ని వైభవంగా నిర్వహించార రాత్రి ఉత్సవం, అలుగు, ఉభయ దాతలుగా తూర్పు విధి చెందిన వారు రాత్రి శ్రీ వెంకటేశ్వర నాటక కళామండలి కిరణ్ కుమార్చే మహాభారత నాటకం నాటకం నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తోకల సోమనాథ్, కార్యదర్శి హరిబాబు, శివ ప్రకాష్ మొదలియార్, బాబు రెడ్డి కృష్ణయ్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**స్కంద పుష్కరిలో గంగా హారతి:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్వామి వారి పుష్కరిలో పౌర్ణమి సందర్భంగా శనివారం రాత్రికి పౌర్ణమి శుభ ఘడియలు రాత్రి ఆరు గంటల నుంచి 8 గంటల వరకు అభిషేకం ప్రత్యేక పూజలు ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రచారాలు అందజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విసి, రిజిస్ట్రార్‌కు విద్యార్థి సంఘం అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంచార్జి ఉపకులపతి, ఆచార్య ప్రొఫెసర్ సిహెచ్ అప్పారావు, రిజిస్టర్ ప్రొఫెసర్ భూపతి నాయుడు కు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం వారి ఇరువురిని వేరువేరుగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి, దుస్సాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. యూనివర్సిటీ మరింత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అలాగే విద్యార్థుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి వారికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున్, జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్, శివ, నరేష్, వీర పాల్గొన్నారు.



# వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

**- పులివర్తి సుధారెడ్డికి వైసీపీ నేతల విజ్ఞప్తి**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై రాజకీయ, వ్యక్తిగత విమర్శలు మానుకొని చంద్రగిరి నియోజకవర్గంలో ప్రశాంతతకు నెలకొల్పడానికి తోడ్పాటున అందివ్వాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డికి వైఎస్ఆర్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినన దామినేటి కేశవులు విజ్ఞప్తి చేశారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్న మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పులివర్తినాని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్రెడ్డిను ఒకే అంటూ అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదన్నారు. గత టీడీపీ పాలనలో 2019లో వైసిపి పాలనలో చంద్రగిరిలో ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యా టలు, దాడులు జరిగలేదని, ప్రస్తుతం ఇందుకు భిన్నంగా కక్ష్య సాధింపు చర్యలు కొనసాగడం విచారకరమన్నారు. రాజకీయంగా అధికార పక్షం, ప్రతిపక్షం నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై మాట్లాడడం సాధారణమేనన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా చంద్రగిరిలో పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. పులివర్తి నానిపై జరిగిన దాడి కేసులో చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని,అతనిపై కేసులు పెట్టడం సరికాదని పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలు మీకు అధికారం ఇచ్చారని, ప్రజల కాంక్ష మేరకు నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు తమ సహకారం కూడా ఉంటుందని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రశాంతత నెలకొల్పేందుకు కృషి చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. న్యాయపరంగా మేము పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని, చంద్రగిరి అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని కక్ష సాధింపు చర్యలు వద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తిరుపతి రూరల్ వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, వెంకటపతి నగర్ సర్పంచి చిన్ని యాదవ్, తిరుచానూరు ఎంపీటీసీ శివశంకర్, భాను, వాసు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంకు కూరగాయల వితరణ



**పలమనేరు, మేజర్ న్యూస్:** శ్రీ స్వామి వారి ప్రధాన దేవాలయం, అనుబంధ దేవాలయమైన శ్రీ మకగదాంబిక సమేత శ్రీ మణికంఠేశ్వరస్వామి ఆలయం నందు ఆదివారం ఆషాడ పౌర్ణమి సందర్భంగా శాకాంబరి అలంకరణ నిర్వహించడం జరుగుతుంది. కావున అలంకరణకు అవసరమైన కూరగాయలను దాతలుచే స్వీకరించడం జరిగింది. సుమారు 15 టన్నుల కూరగాయలుదాతలు పలమనేరుకు చెందిన రవీంద్రారెడ్డి, మోహన్ రెడ్డి, సత్యనారాయణ శెట్టి, బాబు రెడ్డి, శ్రీవారి సేవకుల బృందం, అలంకరణ నిమిత్తం కూరగాయలను దేవాలయంకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరిడెంట్ వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు రైతు సంఘం ఆధ్వర్యంలో పుష్కిట్ స్టీల్ కంపెనీ వద్ద నిరసన




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం మేర్లపాక పంచాయతీలో ఉన్న పుస్పిట్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో గత పది రోజుల క్రితమే ప్రైవేట్ కాంట్రాక్టర్ దారుడు జార?ండ్ రాష్ట్రం నుండి ఒక గ్రూపు కార్మికులను కంపెనీకి తీసుకొని రావడం జరిగింది. వీరు ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటలకు విధులకు హాజరవుతారు. అయితే శుక్రవారం ఉదయం 8:30 గంటలకు బిక్రమ్ హ్యాండ్స 24 సం. పైకి ఎక్కి వెల్డింగ్ చేస్తుండగా ఎటువంటి సేఫ్టీ సదుపాయాలు లేకపోవడంతో ప్రమాదవశాత్తు పైనుంచి పడి తలకు బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. అయితే యాజమాన్యం వారు నిర్లక్ష్యం వహించి ఎవరేం చేస్తారులే అని ఆలోచనతో కాంట్రాక్టర్, యాజమాన్యం వారు కంపెనీలో పనిచేసే కార్మికులుకు కూడా తెలియకుండా శవాన్ని దాచి ఉంచి మృతుడుతో వచ్చిన మిగతా కార్మికులు బిక్రమ్ హ్యాండ్స ఎక్కడని ప్రశ్నించగా అప్పుడు యాజమాన్యం వారు పైనుంచి పడ్డాడని హాస్పిటల్ కి తీసుకెళ్తున్నామని తెలిపారు. ఇంతకు మునుపే చనిపోయిన వ్యక్తిని మృతుడిని రేణిగుంట అమర హాస్పిటల్ కి తీసుకెళ్లగా డాక్టర్ పరిశీలించి వ్యక్తి ఆల్రెడీ చనిపోయాడని తెలిపారు.

# మృతుడి కుటుంబానికి రూ.25లక్షలు పరిహారం ఇవ్వాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పుష్పిత్ స్టీల్ కర్మాగారంలో శుక్రవారం ప్రమాదవశాత్తు మృతి చెందిన జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన బిక్రమ్ 21 కుటుంబానికి 25 లక్షలు పరిహారం అందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య, కార్యదర్శి పెనగడం గురవయ్య శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పుష్పిత్ స్టీల్ కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులకు సరైన రక్షణ పరికరాలు లేకపోవడంతోనే తరచూ కార్మికులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యం వారి భద్రత, రక్షణ విషయంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సమంజసం కాదన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి పుష్పిత్ పరిశ్రమకు నోటీసులు పంపి కార్మికుల భద్రతకు పెద్దపీట వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# వైభవంగపాండవుల జననం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని పచ్చికాపలం మహాభారతం ఉత్సవాల్లో భాగంగా శనివారం పాండవుల జననం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పాండవుల చిన్ననాటి విగ్రహాలను ఉయ్యాలలో ఊపడం పలువురిని అలరింపజేసింది. పాండవుల జననం కార్యక్రమాన్ని ఉభయదారులు మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పాండవుల జనన కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించి తరించారు.

# కైవారం గుడికి విహార యాత్ర

**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని పి జె సి కళ్యాణ మండపం వద్ద నుండి కైవారం గుడికి విహారయాత్రగా బలిజ అభ్యుదయ సేవా సంఘం ప్రెసిడెంట్ పిజెసి బాబు, కోటి, రూపేష్, అమ్ములు తదితరులు పాల్గొని పలమనేరు నుండి బస్సులోని ప్రజల దర్శనార్థం కోటిలింగాలు, కైవారం గుడికి విహారయాత్రగా బయలు దేరినారు. వారందరికీటిఫిన్ ఇడ్లీ వడ అందించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కైవారంలో జరిగే పూజా కార్యక్రమాలకు వెళుతుంటా మన్నారు. అక్కడ అత్యంత వైభవంగా పూజలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బనాగయ్య, శ్రీధర్, అరుణ్, చంద్ర, పుష్పాల వెంకటేశ్వర్లు, రాజా, చంద్రన్న,జన, సుబ్రహ్మణ్యం, లక్ష్మీపతి, శంకరన్న పాల్గొన్నారు.



# సంప్రదాయ కళలను భావితరాలకు అందిద్దాం

**: జాతీయ స్థాయి నాటక పోటీలలో వక్తలు పిలుపు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** భారతదేశ సంస్కృతి, సాంప్రదాయానికి చిహ్నమైన కళ సంపదను పరిరక్షించి భావితరాలకు అందించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. అభినయ ఆర్ట్స్ 24వ వార్షికంలో భాగంగా మహతి కళాక్షేత్రంలో తలపెట్టిన తొమ్మిది రోజుల జాతీయ స్థాయి నాటక, నృత్య పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీల ప్రారంభోత్సవానికి ఇన్కమ్ టాక్స్ అధికారి శివరామకృష్ణ, టీటీడీ మాజీ పాలక మండలి సభ్యుడు పోకల అశోక్ కుమార్, టీటీడీ ధర్మప్రచార పరిషత్ మాజీ డైరెక్టర్ చెన్నకేశవుల నాయుడు, విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్. విశ్వనాథరెడ్డి, గేట్ విద్యాసంస్థల అధినేత తమ్మినేని వెంకటేశ్వర్లు, రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి, నాగిశెట్టి బాలాజి వక్తలుగా హాజరై ప్రసంగించారు. అభినయ ఆర్ట్స్ జాతీయ స్థాయి నాటక, నృత్య పోటీలలో భాగంగా తొలి రోజు ప్రదర్శించచన పౌరాణిక పద్యనాటకం, సాంఘిక నాటక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇందులో భాగం మధ్యాహ్నం శ్రీవినాయక నాటక కళామండలి వారు ప్రదర్శించిన శివలీలలు పద్యనాటకం పౌరాణిక విశిష్టత వాటి సభికులను అలరింపజేసింది. అనంతరం హైదరాబాద్ గోవాడ క్రియేషన్స్ వారు ప్రదర్శించిన మూల్యం సాంఘిక నాటిక ప్రేక్షకులను మేల్కొలుపు కలిగించింది. నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న పరిస్థితులను ఆవిష్కరించి ఆలోచనలు రేకెత్తించింది. వివక్షకు వ్యతిరేకంగా, ఓ వివాహిత ఉద్యమ శంఖారావంతో హక్కులను సాధించిన వైవిధ్య సన్నివేశాలతో ప్రదర్శించి చైతన్యాన్ని కలిగించింది. దీనికి ముందు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు, కళా బృందాలు ప్రదర్శించిన జానపద, శాస్త్రీయ నృత్యాలు అబ్బుర పరిచాయి.

పోటీల ప్రారంభోత్సవానికి ఇన్కమ్ టాక్స్ అధికారి శివరామకృష్ణ, టీటిడి మాజీ పాలిక మండలి సభ్యుడు పాకల అశోక్ కుమార్, టీటీడీ ధర్మప్రచార పరిషత్ మాజీ డైరెక్షన్ చెన్నకేశవులు నాయుడు, విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్.విశ్వనాథరెడ్డి, గేట్ విద్యాసంస్థల అధినేత తమ్మినేని వెంకటేశ్వర్లు, రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి, నాగిశెట్టి బాలాజి వక్తలుగా హాజరై ప్రసంగించారు. నేటి ఆధునిక సమాజంలో విదేశీ సంస్కృతి, ఆధునిక పోకడలు విస్తృత నేపథ్యంలో భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలకు మార్గదర్శకమైన సాంప్రదాయ కళలు కనుమరుగవుతున్న నేపథ్యంలో అభినయ ఆర్ట్స్ వంటి కళా సంస్థల కార్యక్రమాల ద్వారా నాటక, నృత్య కళలు నేటి తటానికి అందిస్తున్నారని పేర్కొన్నారు ఎక్కడ కళలు వికాసవంతమవుతాయో అక్కడ సుభిక్షత ఉంటుందన్నారు. కనుమరుగవుతున్న కళలను, కళాకారులను ప్రోత్సహిస్తూ భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. గత 24 ఏళ్లుగా అభినయ ఆర్ట్స్ వ్యవస్థాపక కార్యదర్శి బీఎన్ రెడ్డి కళల వికాసానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అభినయ ఆర్ట్స్ అధ్యక్షుడు మబ్బు సూర్యనారాయణరెడ్డి, ప్రతినిధులు విజయకుమార్, ఇరమునిశేఖర జయచంద్ర, శ్రీనివాసులురెడ్డి, ఎన్. ధర్మయ్య, మర్థం గజేంద్ర పాల్గొన్నారు.







# మతిభ్రమించి చెవిరెడ్డి నిరాధార ఆరోపణలు

- **తన కుటుంబంపై ఆరోపణలు చేస్తే కోర్టుకు లాగుతాను**
- **మొదటి సాక్షి అయిన తనను సిట్ అధికారులు విచారణ చేపట్టాలి**
- **నాని హత్యాయత్నంలో చెవిరెడ్డి కుటుంబ ఆధారాలు ఉన్నాయి**
- **విలేకరుల సమావేశంలో పులివర్తి సుధారెడ్డి**




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేక మతిస్థిమితం కోల్పోయి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మతిభ్రమించి తమ కుటుంబంపై నిరాధార ఆరోపణలను చేస్తూ ప్రజలలో అలజడి సృష్టించాలనే ప్రయత్నాలను మానుకోవాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి హితవు పలికారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజకీయాలపై మక్కువతో పులివర్తి నాని చాలా కాలం క్రితమే వ్యాపారాలు వదలి ప్రజల్లోకి వెళ్లారని, అప్పటినుండి తానే వ్యాపార కార్యకలాపాలను నడిపిస్తున్నానని అన్నారు. మాకు సంబంధించిన క్వారీలపై అపరాధ రుసుము వేయడంపై కోర్టును ఆశ్రయించామని కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల మేరకు ఇప్పటివరకు క్వారీలను నడుపుతూ వస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తామేదో పార్టీ క్యాడర్ ను మరిచిపోయి వ్యవహరిస్తున్నట్లు, నామినేటెడ్ పదవులు ఇవ్వలేదని మీడియాకు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పదవ తరగతి చదివిన వ్యక్తి నేడు చంద్రగిరి ఎమ్మెల్యే అయ్యాడని, అధికారంలో ఉన్న సమయంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇప్పుడు నెల రోజుల్లో ఎమ్మెల్యేగా పులివర్తి నాని చేస్తున్న కార్యక్రమాలను ఎందుకు చేయలేకపోయారో ఆలోచించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం గెలిచి నెల రోజులే అవుతున్న అప్పుడే చిచ్చులు పెట్టాలని ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయాలా అనే అంశంపై అధికారులతో సమాలోచన చర్చలు చేసుకుంటుంటే ఇటువంటి దిగజారుడు ఆరోపణలు మా కుటుంబంపై చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇకపై తన కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేస్తే కోర్టును ఆశ్రయిస్తానని హెచ్చరించారు. ఎమ్మెల్యే నాని కన్నా తాను నియోజకవర్గంలో అధికంగా పర్యటించి ప్రజా సమస్యలను గుర్తించానని, వాటిని పరిష్కరించడానికి త్వరలో పర్యటన ప్రణాళిక విడుదల చేస్తానన్నారు. సిట్ అధికారులు మొదట సాక్షి అయిన తనను ఇప్పటివరకు విచారణ చేయలేదని, పులివర్తి నాని హత్యాయత్నం కేసులో చెవిరెడ్డి కుటుంబ సభ్యులు ఉన్నారు అనడానికి బలమైన ఆధారాలను సేకరించామన్నారు. అధికార దాహంతో చిన్న వయస్కుడు అయిన మోహిత్ రెడ్డిని కూడా తనలాగే తయారు చేశారని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై తీవ్రంగా స్పందించారు. మమ్మల్ని ఢీ కొట్టాలంటే ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. చంద్రగిరి నియోజకవర్గంలో దొంగ ఓటర్ల విచారణ కోసం 2014, 2019, 2024కు సంబంధించిన ఓటర్ జాబితాపై విచారణ జరపాలని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రభుత్వానికి లేఖ రాయాలని సూచించారు. చిన్న ఉద్యోగం చేసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఇన్ని వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయో మీడియాకు వివరించాలని డిమాండ్ చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి జిల్లా ఎస్పీ తగిన చర్యలు తీసుకునేలా ప్రయత్నాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో టిడిపి తిరుపతి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు రామాంజేరి మహేశ్వరి, కార్యదర్శి గోపీనాథ్, ఉమ్మడి శెట్టిపల్లె పంచాయతీ టీడీపీ అధ్యక్షులు ఈశ్వరయ్య, శ్రీధర్ నాయుడు, మధు శేఖర్ పాల్గొన్నారు.

# గురు పూర్ణిమ- ప్రత్యేక కథనం

**వ్యాసపూర్ణిమ–గురుపౌర్ణమి విశిష్టత:**

మనందరిలోనూ పవిత్రమయిన హృదయం ఉంది. కాని చీకటి అనే అజ్ఞానంతో మనసంతా చెడు ఆలోచనలతోనూ, దుర్గుణాలతోను నిండిపోవడం వల్ల దానిని గుర్తించలేక పోతున్నాము. మన అజ్ఞానం ఎంతంటే– దీపం వెలిగించ మన్నప్పుడు నీటికీ , నూనెకు తేడా తెలియనటువంటి చీకటి స్థితిలో ఉన్నాము. మరి ఈ చీకటి స్థితి నుంచి బయటపడి జ్ఞానదీపాన్ని వెలించు కోవాలంటే మంచి సద్గురువు చాలా అవసరం.

## గురువు అంటే...

గురువు అంటే బ్రహ్మ , విష్ణు , మహేశ్వరులు ఒకటై జన్మించిన రూపం అంటే సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపమే గురువు. గు అంటే అంధకారము లేదా అజ్ఞానాన్ని, రు అంటే నిరోధించుట లేక నశింప చేయుట అని! గురువు అంటే అజ్ఞానాన్ని నశింప చేయువారు అని అర్థము. శబ్దమంధకారస్యరుతన్నిరోధకః అని పెద్దల వచనం! గురువు చేయవలసినది తన శిష్యులను అంధకారంలోంచి వెలుగులోకి తీసుకు రావడం. ఈ భౌతిక జగత్తులో ఏ మానవుడూ సంసారయాతనలు అనుభవించకుండా చూడటం ఆ గురువు కర్తవ్యం. ఆ గురువు సాన్నిధ్యంలో కామ,క్రోధ , లోభ , మోహ , మద , మాత్సర్యాలు అనే దుర్గుణాలను , అహంకారాన్ని విడిచిపెట్టి ధ్యాన సాధన చేస్తే హృదయం పవిత్రమవుతుంది. అప్పుడు ఆ పవిత్ర మైన హృదయంలో జ్ఞానమనే దీపం వెలిగించుకోవడం సాధ్యమవుతుంది. విజ్ఞానానికి మూలం విద్య. ఆ విజ్ఞానాన్ని నేర్పేవాడే గురువు. అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞానాన్ని అందించే గురువుని ఎప్పుడూ గౌరవించాలి. ఒకప్పుడు గురుకులాలుండేవి. వాటిలో చేరిన విద్యార్థులకు తల్లీ తండ్రీ అన్నీ తామే అయ్యేవారు గురువులు. మాతృదేవోభవ , పితృదేవోభవ , ఆచార్యదేవోభవ అంటారు. తల్లీ తండ్రీ తరువాత స్థానం గురువుదే. ”గురుబ్రహ్మ, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః” దైవోపచారం చేస్తే గురువైనా రక్షిస్తాడు. అదే గురువుకు కోపం వస్తే ముల్లోకాలలో ఎవరూ రక్షించలేరట. అందుకే సమస్త విద్యలను నేర్పే గురువుకు , జ్ఞానాన్ని అందించే గురువుకు సేవచేసి , గురుకృప పొంది మహనీయులైనవారు ఎందరో వున్నారు. ”గురువునూ, గోవిందుడిని పక్కనపెట్టి ముందు ఎవరికి నమస్కారం చేస్తావంటే , గురువుకే నమస్కరిస్తాను. కారణం గోవిందుడు వున్నాడని చెప్పింది గురువేకదా”లి అంటాడు భక్త కబీర్ దాస్. అదీ మన భరతీయసంస్కృతి ఆర్షధర్మం నేర్పిన గురువు యొక్క ప్రాముఖ్యం.
కాబట్టి లిగురుపౌర్ణమినాడులి ప్రతి ఒక్కరూ గురువుల్ని సేవించాలి.

## గురు పూర్ణిమ విశిష్టత:

వ్యాసం వసిష్ఠ నప్తారం శక్తేః పౌత్రమకల్మషమ్ !
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్ !!
వ్యాసాయ విష్ణు రూపాయ వ్యాసరూపాయ విష్ణవే !
నమో వైబ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః !!

ప్రతి సంవత్సరం ఆషాడ శుద్ధ పౌర్ణమి రోజున 'వ్యాస మహర్షి' జన్మ తిథి అయిన గురు పూర్ణిమ గా మనం జరుపుకుంటాం. ఈ రోజున గురుపూజోత్సవం జరిపి గురువులకు కానుకలు బహుమతులు సమర్పించి వారిని సత్కరించి వారి ఆశీర్వాదములు తీసుకొంటారు. తమ జీవితానికి మార్గనిర్దేశం చేసి , ముక్తి వైపు నడిపించినందుకు ప్రతిఫలంగా ఇలా చేస్తారు. గురువుల పట్ల ఇదే గౌరవం అన్నివేళలా పాటిస్తున్నప్పటికీ ఈ రోజు వ్యాసమహాముని పుట్టిన రోజు కాబట్టి దీనికంత ప్రాధాన్యత ఉంది. గురువు అంటే ఆధ్యాత్మిక జ్ఞానాన్ని బోధించేవాడు. చాలామంది హిందువులు తమ గురువులతో జీవితాంతం అనుబంధం ఏర్పరుచుకుని ఉంటారు. ఇది కుటుంబ సంబంధం కూడా కావచ్చు. తర తరాలకూ కొనసాగవచ్చు. సనాతన ధర్మంలో గురువును భగవంతునికి భక్తునికి మధ్య సంధాన కర్తగా భావిస్తుంటారు. వేదవ్యాసుని మానవజాతి కంతటికి మంచి ఆధ్యాత్మిక వారసత్వాన్ని మిగిల్చి వెళ్ళారు కాబట్టి ఆయనను మానవాళికంతటికీ గురువుగా భావిస్తుంటారు. వేదవ్యాసుని పూర్వనామం– కృష్ణ ద్వైపాయనుడు. వేదకాలపు సంస్కృతినంతా నాలుగు వేదాల్లో ఆయన సంకలనం చేసిన తరువాత ఆయన్ను వేదవ్యాసుడిగా పిలవడం ప్రారంభించారు. లోకానికంతటికీ జ్ఞానాన్ని అందించిన గురువు వ్యాసుడు కాబట్టి వ్యాసుని జన్మ తిథిఅయిన లిఆషాఢ శుద్ధ పూర్ణిమనులి 'గురు పూర్ణిమ'గా జరుపుకోవడం ఆచారమైంది. అంతే గానీ ఈమధ్య పుట్టిన బాబాల పుట్టినరోజు కాదు!
మామూలు రోజులలో కన్నా ఈ వ్యాస పూర్ణిమ నాడు గురువు నుండి వెలువడే ఆశీర్వచనాలు వేయి రెట్లు ఎక్కువగా పొంద వచ్చుట.. అందుకే ఈ రోజు గురుపూజోత్సవం లో పాల్గొని గురువు కరుణా కటాక్షములను పొందవచ్చు.. గురు అనే పదంలో 'గు' అనే అక్షరం అంధకారాన్ని 'రు' అనే అక్షరం వెలుగును సూచిస్తాయి..

జ్ఞానశక్తి సమారూఢః తత్త్వమాలావిభూషితః
భుక్తిముక్తి ప్రదాతా చ తస్మై శ్రీ గురవే నమః

శిష్యునిలో అజ్ఞానాంధకారాలను తొలగించే బాధ్యతను గురువు తీసుకుంటాడు.. కాబట్టి... గురువుకే ప్రథమ స్థానమునిచ్చారు.. మాతా , పిత , గురువులలో జన్మనిచ్చిన వారి ప్రక్కన గురువుకి అత్యంత విశిష్టమైన స్థానాన్ని కల్పించినది ఇందుకే...
అలానే ఈ రోజు తప్పకుండా ఈ శ్లోకం స్మరించుకోవాలి..

నమోస్తుతే వ్యాస విశాల బుద్దే పుల్లార విందాయత పత్రనేత్ర
వినత్వయా భారత తైల పూర్ణః ప్రజ్వాలితో జ్ఞానమాయః ప్రదీపః
న గురోరధికం తత్త్వం న గురోరధికం తపః
తత్త్వానాత్పరం నాస్తి తస్మై శ్రీగురవే నమః
('గురువును మించిన తత్వం తపస్సు జ్ఞానం వేరొకటి లేవు')

గురుపౌర్ణమినాడు వ్యాసులవారు రచించిన ఏ గ్రంథం చదివినా , చాలా మంచిది. గురుపీఠానికి ఆద్యులైన నారాయణుడిని , సదాశివుడిని , బ్రహ్మదేవుడిని , వసిష్ఠులవారిని , శక్తిమునిని , పరాశరుడిని , వ్యాసులవారిని , శుకమహామునిని , గౌడపాదులవారిని , గోవింద భగవత్పాదులను, శంకరాచార్యులవారిని ఈ రోజు పూజిస్తే విశేషఫలం లభిస్తుంది. అంతేకాదు తమ గురువులను కూడా ప్రతి ఒక్కరూ ఈ రోజున గౌరవించి పూజించాలి.

**– చౌడేపల్లి మేజర్‌న్యూస్**

## బొప్పరాజు పల్లిలో గురుపౌర్ణమి వేడుకలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలం, అనుప్పల్లి పంచాయతీ లో గల బొప్పరాజు పల్లి గ్రామంలో వెలసి ఉన్న శిరిడి సాయిబాబా గురు పౌర్ణమి వేడుకలు మండల టి ఎన్ టి యు సి,ప్రెసిడెంట్ సోము రాయల్ ఆధ్వర్యంలో కలిజం పూజ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిరిడి సాయి బాబా గురు పౌర్ణమి సందర్భంగా స్వామివారికి రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జెడి జగన్, జై చంద్ర నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి గిరిబాబు, మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమాపతి నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్పీకి దళిత విద్యార్థి సేన శుభాకాంక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇటీవల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎల్ సుబ్బారాయుడుకు భారతీయ దళిత విద్యార్థి సేన శుభా కాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి ఎల్ సుబ్బా రాయుడును మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మాదిగ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ మాదిగ, భారతీయ దళిత విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు కొండ యుగంధర్, రామ, సుకుమార్, పి.ప్రభు, పి.మురళి పాల్గొన్నారు.

## ఎస్.కిరణ్ కుమారీకు డాక్టరేట్ ప్రధానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థిని యస్.కిరణ్ కుమారీకి డాక్టరేట్ ప్రధానం చేశారు. న్యాయ శాస్త్ర విభాగపు ఆచార్యులు, న్యాయ విభాగపు హెడ్, అసోసియేట్ ప్రొఫెసర్ డా౹౹ఎయస్. మాధురీ పరదేశి పర్యవేక్షణలో "రోల్ ఆఫ్ పేటెంట్స్ ఇన్ ఫార్మాస్యూటి కల్ ఇండస్ట్రీ అండ్ రైట్ టు హెల్త్ ఇన్ ఇండియా " అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని కిరణ్ కుమారీ సమర్పించారు. అందుకు ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు.

## బజాజ్ కొత్త పల్సర్ ఎన్ఎస్ 400 ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ం**

రేణిగుంట రోడ్డులోని శ్రీరామ్ ఎంటర్ప్రైజెస్ షో రూమ్ లో శనివారం బజాజ్ వారి బిగ్గెస్ట్ పల్సర్ ఎన్ఎస్ 400 ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు ముఖ్య అతిథి హాజరై కొత్త పల్సర్ వాహనాన్ని ఆవిష్కరించారు. సరికొత్త ఫీచర్స్ తో నేటి ఆధునిక కాలానికి అనుగుణంగా యువతకు అవసరమైన రీతిలో కొత్త పల్సర్ వాహనాన్ని మార్కెట్లోకి విడుదల చేయడం అభినంద నీయమన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలం దరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. షోరూం అధినేత శ్రీనివాసరావు, సాకేత రామ్ మాట్లాడుతూ గత 34 సంవత్స రాలుగా తమ షోరూమ్ ద్వారా బజాజ్ వివాహనాలను కాలానికి అనుగుణంగా సరికొత్త టెక్నాలజీతో అందిస్తూ ఆదరణ పొందుతున్నామన్నారు. ప్రస్తుతం మార్కెట్లోకి విడుదల చేసిన పల్సర్ ఎన్ఎస్ 400- 373 సీసీ ఇంజిన్ తో శక్తివంతమైన వేగం సౌలభ్యం కలిగి ఉందన్నారు. అంతేకాక 40 బీహెచ్పి శక్తి ఉత్పత్తితో స్పీడ్ పవర్ ట్రైన్ ద్వారా వెనక చక్రానికి 35 ఎంఎం టార్కును సపోర్ట్ చేస్తుంది అన్నారు. వివాహనంలో బ్రేకులు ముందువైపు కు తల కిందులుగా ఉండి కోరుకున్న వెనకవైపు ఒకే డిస్క్ ద్వారా నిర్వహించ డం జరుగుతుంద న్నారు. ఇందులో రైట్ బై వైర్ దోరిటర్ స్విచ్ చేయగల ట్రాక్షన్ కలిగి ఉంటుందన్నారు. ఎల్ఈడి లైటింగ్, టర్న్ బై టర్న్ నావిగేషన్, డిస్ప్లేతో కూడిన డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, బ్లూటూత్ కనెక్టివిటీ సదుపాయాలు ఉంటాయన్నారు. ఈ సరికొత్త టెక్నాలజీ వాహనాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షోరూం మరో అధినేత అభినవరామ్, పృధ్వి షోరూం అధినేత పృధ్వి, సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.



## వైసీపీ హత్యలు.. కూటమిపై నిందలా.?

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జరుగుతున్న హత్యలను కూటమి ప్రభుత్వంపైకి నెట్టడం మంచి పద్ధతి కాదని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు అన్నారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి అధికారం లేకపోతే జీవించలేని పరిస్థితిలో ఉన్నాడని, రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ నాయకులు కొట్టుకుంటే హత్యలు చేసుకుంటే ఎన్డీఏ కూటమికి అంట కట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. సిగ్గు శరం లేకుండా జగన్మోహన్ రెడ్డి నిన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏపీలో రాష్ట్రపతి పాలన కావాలని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల్లో 1381 మందిని హత్య చేయించారని, అప్పుడు రాష్ట్రపతి పాలన ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. అసలు జగన్మోహన్ రెడ్డి పాలన చూస్తే ఒక్కరోజు కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలు లేకుండా నడిచిందని, ఇప్పుడు రాష్ట్రపతి పాలన అడగడం సిగ్గుమాలిన చర్యన్నారు. ఎపిలో శాంతిభద్రతలు కరువయ్యాయని జగన్ చెప్పడం హాస్యాస్పదం ఉందని, జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో సామాన్య ప్రజలు రోడ్డుమీదికి వచ్చే పరిస్థితి ఉండేది కాదని, ప్రతిపక్షాలను రోడ్డు మీదకి ఎప్పుడు రాణించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షులు కృష్ణ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట వాసుదేవ్, నియోజకవర్గ అధ్యక్షులు కరణం సందీప్, రఫీ, రంజిత్ నాయుడు, శ్రీరామ్ ,సంతోష్, లోకేష్, గోపి, శివ, నాగరాజా పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా వాహనాలు తనిఖీలు

### ఎన్ఫోర్స్మెంట్ విధులను పెంచి నేర నియంత్రణ చర్యలు

### అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా గట్టి చర్యలు

### జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

నాకాబందీలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాంతి భద్రతల అదనపు ఎస్పీ ఎల్ కులశేఖర్ పర్యవేక్షణలో శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధి లో 54 ప్రదేశాలలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ విధులను పెంచి నిరంతరం ప్రజలతో మమేకమై, నేరస్తులపై గట్టి నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు జిల్లా పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. తనిఖీలు నిర్వహిస్తున్న చెర్లోపల్లి జంక్షన్, అలిపిరి జంక్షన్, లీలామహల్ జంక్షన్, ఆర్టీవో ఆఫీస్ సర్కిల్ ప్రాంతాలకు జిల్లా ఎస్పీ వెళ్లి ఆకస్మికంగా వాహన తనిఖీలు చేశారు. ఆటో డ్రైవర్లు, వాహనదారులతో ముచ్చటిస్తూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా సూత్రాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు ఆర్సి, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకర ణకు ట్రాఫిక్ పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు. అలాగే గంజాయి, అక్రమ మద్యం, మత్తు పదార్థాలు వంటి ఇతరత్రా అసాంఘిక కార్యకలాపాల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే జిల్లా పోలీసు వాట్సప్ నెంబర్ 8099999977కు తెలియజేసి నేర నియంత్రణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. సమాచారం అందించి న వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా గట్టి చర్యలు తీసుకొని జిల్లాలో నేర నియంత్రణ చేస్తూ శాంతి భద్రతలను పరిరక్షణ చేయడమే ధ్యేయంగా జిల్లా పోలీసులు పనిచేస్తున్నారని ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు.



